


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 31 ఆగస్టు 2025 పేజీలు 13


## కృష్ణానగర్ అంతా చెరువే

- ఆధారాలు ఉన్నాయి
- అందరు కలిసే సమస్య పరిష్కరిద్దాం
- శ్రీకృష్ణ నగర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ లో మురుగునీరు తాండవిస్తుందని, వర్షం పడితే ఏరులా పారుతుందని శనివారం శ్రీకృష్ణ నగర్లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో స్థానికులు విన్నవించడం తో హైడ్రా కమిషనర్ సమస్య ఏ ఒక్కరితో పరిష్కారం కాదని, ఇక్కడ సమస్య అందరు కలిసి పరిష్కరించాలని, కృష్ణ నగర్ అంతా చెరువేనని, కబ్జా చేసి కట్టారని, ఆధారాలు నా వద్ద ఉన్నాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. మిగతా 2లో

### ఎర్రజెండా నీడలో ఎదిగి ఒదిగిన యోధుడు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి

### సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 30 : నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉండే విధంగా రాష్ట్ర మంత్రిమండలిలో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “సిద్ధాంతాలు చెప్పడమే కాదు. నమ్మిన సిద్ధాంతం కోసం 65 సంవత్సరాలు నిబద్ధతతో జీవించడం ద్వారా సురవరం సుధాకర్ రెడ్డికి గౌరవం దక్కిందని స్పష్టం చేశారు. మిగతా 2లో




25 YEARS. HOSPITALS. | REAL WEALTH IS GOOD HEALTH.

KIMS HOSPITALS™

# Incision-less Treatments with New-Age Technologies, without the Fear of Surgery.



**MRgFUS,** Knifeless Brain Procedure for Treating **Tremor-Dominant Parkinson's** and **Essential Tremors.**

**Benefits of MRgFUS:**
- Proven to reduce Tremors severity
- Single Session Treatment
- Safe and Effective • Personalized Treatment
- MRI-Guided Precision

No Incisions | No Anaesthesia | Same Day Discharge

**For appointments call: +91 79958 88481**

**Tulsa-Pro System.**
The Pro in Prostate Care South Asia's First and India's only Hospital to offer this Treatment for **Prostate Cancer** and **BPH Care.**



**The Tulsa-Pro Advantage:**
- No Scars or Surgical Cuts
- Radiation-Free Treatment
- MRI-Guided Precision
- Preserves Sexual and Urinary Function
- Faster Recovery Time
- FDA Approved and Clinically Proven

**For appointments call: +91 81795 17733**



A new era in Non-Invasive Neurosurgery.
**Gamma Knife,** Gold Standard in **Brain Radiosurgery.**

**Conditions Treated by Gamma Knife:**
- Brain Metastasis • Vascular Malformations
- Nerve Tumours • Other Brain Lesions

No General Anaesthesia | Suitable for patients unfit for Open Surgery | Outpatient Procedure

**For appointments call: +91 70930 86611**

**Address:** KIMS Hospitals, Minister Road, Secunderabad.
www.kimshospitals.com | Call: 040 - 4488 5000

# పెట్టుబడిదారుల అవగాహన శిబిరం




హైదరాబాద్, ఆగస్టు 2025: సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఆధ్వర్యంలో ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా సికింద్రాబాద్‌లోని హర్యానా భవన్‌లో నివేశక్ శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో వాటాదారులకు చెల్లించని డివిడెండ్లు, అనామకంగా ఉన్న షేర్లు తిరిగి పొందేందుకు సహాయం అందించడంతో పాటు వ్యవస్థలో పెరిగిపోతున్న అనామక పెట్టుబడి ఆస్తులను తగ్గించడం, పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను రక్షించుకోవడంలో శక్తివంతం కావడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ శిబిరాన్ని ప్రముఖ మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌స్టిట్యూషన్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ, ఎన్ఎస్‌డీఎల్ తో పాటు రిజిస్ట్రార్, ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పూర్వ షేర్‌రిజిస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎంయూఎఫ్జీ ఇన్‌టైమ్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఈపీఎఫ్ఏ జాయింట్ సెక్రటరీ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ సీఈఓ అనితా షా అకేళ్ల, సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జీవన్ సోన్పరోటే, సునీల్ జయవంత్ కదమ్, ఐఈపీఎఫ్ఏ జనరల్ మేనేజర్ లెఫ్టినెంట్ కల్నల్ ఆదిత్య సింహా, సెబీ జనరల్ మేనేజర్ బినోద్ శర్మ హాజరయ్యారు. సీడీఎస్ఎల్ రూపొందించిన ఇన్వెస్టర్ గైడ్ ను ఐఈపీఎఫ్ఏ, సెబీ ఇతరులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ గైడ్‌లో పెట్టుబడిదారులు తమ క్లెయిమ్ ప్రాసెస్‌కు సంబంధించిన ప్రశ్నలను పరిష్కరించుకునేందుకు దశలవారీ మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, రిటైల్ ఇన్వెస్టర్లు, కార్పొరేట్ నిపుణులు పాల్గొన్నారు.



శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజున శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో సామూహిక గణపతి హోమము నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో గణపతి హోమము లో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు..... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

# వినాయక చవితి సంబురాల్లో హబీబా సుల్తాన



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బోరబండ డివిజన్ వినాయక్‌రావు నగర్‌లో గల మాజీ కార్పొరేటర్ వనజా లక్ష్మణ్ గౌడ్ నివాసంలో కొలువు దీరిన వినయక మండపంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు దంపతుల ఆహ్వానం మేరకు ప్రస్థుత కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వనజా గౌడ్ హబీబా సుల్తాను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తమ తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జిమ్మికుంట్ల అంజమ్మ అంతయ్య గౌడ్ (జీఏఏ ఫౌండేషన్ ) పేరుతో మా కుమారుడు గోవర్ధన్ గౌడ్ స్థాపించిన ఈ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో గత 18 యేండ్లుగా గణపతిని నెలకొల్పుతూ తరిస్తున్నాము. మా కుటుంబం అని కాకుండా పరిసరాల ప్రజలు ఉత్సవాల్లో పాల్గొంటు స్వామి వారి ఆశీసులు పొందుతున్న సందర్భం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలుపుతూ గంగాజమునా తహజీబ్‌కు నిజమైన నిర్వచనంగా నిలుస్తు కులమతాలకతీతంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రతీ పండుగ సంబురాల్లో స్వయంగా పాల్గొంటు బాబా ఫసియుద్దీన్ హబీబా సుల్తాన దంపతులు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కాసుల మహేష్ గౌడ్,ఆనంద్, రవీందర్, పి.ఆనంద్, అశోక్, మహేందర్ గౌడ్, విజయ్, కృష్ణ , సత్యవతి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా నీడలో ఎదిగి ఒదిగిన యోధుడు

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి

**మొదటి పేజి తరువాయి :**ఆయన ఏ జెండాను మోశారో, ఏ జెండా మోయడం గొప్పగా భావించారో.. చివరి శ్వాస తర్వాత కూడా ఆ జెండా నీడనే విశ్రమించడం అత్యంత అరుదన్నారు. ప్రజలతో గుర్తింపబడిన మహనీయుల పేర్లు తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా నిలవాలనే ఉద్దేశంతో తెలుగు విశ్వ విద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు, కోఠీ మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టుకున్నామని వివరించారు. సామాన్య ప్రజల్లో చైతన్యం నింపి గోల్కొండ కోటను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న అందరికీ స్ఫూర్తిగా నిలవాలని ట్యాంక్‌బండ్‌పై వారి విగ్రహాన్ని ప్రతిష్టించుకుంటున్నామని తెలిపారు.

ఒక ప్రాంతం నుంచి సమాజంలో గుర్తింపు పొందిన ఉన్నప్పుడు చెప్పుకోవడానికి ఆ ప్రాంత వాసులకు గర్వంగా ఉంటుందని. మొదటి తరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణా రావు, రెండో తరంలో జైపాల్ రెడ్డి , సురవరం సుధాకర్ రెడ్డి వారెప్పుడు సమాజంలో గౌరవం పొందుతూనే ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రజాస్వామిక మూల సిద్ధాంతానికి విరుద్ధంగా పెరిగిపోతున్న విపరీత పోకడలను అడ్డుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను హరించే ప్రమాదకర పరిస్థితులను తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్య పరిచే ఆలోచన ఎవరూ చేయడం లేదని అందుకోసం ఐక్య కార్యాచరణ నిర్మించుకున్నప్పుడే సురవరం లాంటి నేతకు ఘనమైన నివాళి అన్నారు. సంస్మరణ సభలో రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , సురవరం విజయలక్ష్మి , సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సీనియర్ నాయకులు కె. నారాయణ, కేవీపీ రామచందర్ రావు , రామకృష్ణ , శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణానగర్ అంతా చెరువే

**మొదటి పేజీ తరువాయి :**సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, దీనికి అందరి సహకారం అవసరం అన్నారు. త్వరలో కృష్ణ నగర్ సమస్య పై ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకి యూసుఫ్ గూడా డివిజన్లోని శ్రీకృష్ణ నగర్ బి %డ% సి బ్లాక్ లో పేర్కొన్న డ్రైనేజ్ అలాగే వర్షాలతో బురదమయమైన రోడ్లన్నీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయి పరిశీలన చేసి, తక్షణమే జిహెచ్ఎంసి %డ% హైడ్రా సంయుక్తంగా బ్రాహ్మణ వీధిలో నుంచి శ్రీకృష్ణ నగర్ కి వెళ్లే దారిలో యుద్ధ ప్రతిపాదన పైన తక్షణమే వీధిలని జెసిబి లతో, జిహెచ్ఎంసి, హైడ్రా వాహనాల ద్వారా బురదని తొలగించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ నాయకులు



కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేద ప్రజలు అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. శనివారం 126 జగదిరిగుట్ట డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన వనసర్ల గంగా లక్ష్మి భర్త వెంకట రామన్, అంజయ్య నగర్ కు చెందిన క్రిష్ణ బిట్టు తండ్రి బాలరాజు, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ కు చెందిన అఫ్రీన్ బేగం భర్త మీర్జా కుదుస్ బెగ్, ఇందిరా గాంధీ నగర్ కు చెందిన భాగ్యలక్ష్మి భర్త గోపాల్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని శనివారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, మెట్ల శీను, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీనివాస్, విత్తనాల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి అంజన్ కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు

## - ప్రజలను సల్లంగా చూడాలని వేడుకోలు

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్ వెంచర్ 3 అలాగే రాజీవ్‌నగర్ కాలనీ మండపాల్లో కొలువుదీరిన వినాయకుని ఉత్సవాల్లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి పార్లమెంట్ సభ్యులు అంజన్‌కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దూరమై అందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష్యులు నాగళ్ళ నర్సింహారావు, సభ్యులు మల్లాది విజయలక్ష్మి, కాంగ్రేస్ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, సుబ్రహ్మణ్యం రాజు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కుందారం దంపతులకు సత్కారం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : త్రిశూల్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తేజ గారి ఆధ్వర్యంలో వినాయకుడు ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఈరోజు బి సి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారిని ఆహ్వానించి గణేశ చారి జయ లక్ష్మి దంపతులచే పూజా కార్యక్రమం ఆకుల రాము వారి సతీమణి అర్చన చేయబడింది ఈ కార్యక్రమంలో కొందారం అరవింద్ కుమార్ మద్దోజు శ్రీహర్ష ముఖేష్ అభిషేక్ అక్షయ్ ఆర్యన్ వినయ్ అభినవ్ సాయి శ్రీకాంత్ కాలనీ పెద్దలు యాదగిరి గారు మహిళా సంఘం నాయకురాలు స్వర్ణలత స్రవంతి నిహారిక లహరిక లక్ష్మమ్మ అసోసియేషన్ పెద్దలందరూ కలిసి బీసీ కుల సంఘాలు చేసి చైర్మన్ కుందారం గణేష్ చారి దంపతులు జయలక్ష్మి సన్మానించారు.

# విజయవంతంగా ముగిసిన అధునాతన ఎఫ్ డీపీ డీప్ ఫేక్ టెక్నాలజీ

## సైబర్ భద్రతలపై సమగ్ర అవగాహన కల్పించిన పరిశ్రమ నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యం లో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు: గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల)అధునాతన అధ్యాపక వికాస కార్యక్రమం(ఎఫ్ డీపీ శనివారం విజయవంతంగా ముగిసింది. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్డ్ పథకం కింద ఆగస్టు 18–30 వరకు దీనిని ఏర్పాటు చేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) సృష్టించిన సింథటిక్ మీడియా యొక్క పెరుగుతున్న ప్రమాదాలను ఎదుర్కోవడానికి అధ్యాపకులు, పరిశోధకులను అధునాతన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఈ ఎఫ్ డీపీని లక్ష్యించారు. డీప్ ఫేక్ జనరేషన్ మెకానిజమ్స్, సైబర్ మోసం, తప్పుడు సమాచారం, దొంగతనాన్ని గుర్తించడం, ఏఐ ఆధారిత గుర్తింపు పద్ధతులు, ప్రతికూల రక్షణ వ్యూహాలు, నైతిక పరిశీలనలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ హైదరాబాదు, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ప్రముఖ ఐటీ సంస్థల ప్రముఖులు పలు నైపుణ్యాలపై ఉపన్యాసాలు, కేస్ స్టడీలు, ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. డీప్ ఫేక్ ముప్పులకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొన్న వారికి విలువైన అంతర్దృష్టులను అందించారు. ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో భాగంగా నాలుగు పారిశ్రామిక సందర్శనలను కూడా ఏర్పాటు చేశారు. భారతదేశంలోని అతిపెద్ద ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ అయిన టీ-హబ్, భారతదేశపు అతిపెద్ద ప్రొటోటైపింగ్ కేంద్రం టీ-వర్క్స్, ఐఐటీ హైదరాబాదులోని టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ %–%అందులోని టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్ నావిగేషన్ , జీఎంఆర్ గ్రూపు ఆవిష్కరణ విభాగం జీఎంఆర్ ఇన్నోవెక్స్ లను సందర్శించి, అక్కడి ఆవిష్కరణలు, స్మార్ట్, స్థిరమైన మౌలిక సదుపాయాలపై విలువైన అనుభవాన్ని పొందారు. డీప్ ఫేక్ టెక్నాలజీల యొక్క సమగ్ర అవగాహన, గుర్తింపు పద్ధతులలో నైపుణ్యం, మెరుగైన సైబర్ భద్రతా అవగాహన, ప్రతిఘటనల అమలు, నైతిక, చట్టపరమైన దృక్పథాల గురించి తెలుసుకున్నారు. అలాగే పరిశోధన, పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశ్రమ ఔచిత్యం కోసం అవకాశాలు వంటి కీలకమైన అంశాలపై పట్టు సాధించారు. ఎఫ్ డీపీ సమన్వయకర్త ప్రొఫెసర్ అక్కలక్ష్మి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# హిమాలయ వెల్‌నెస్ 'వరల్డ్ ఆఫ్ నీమ్' ఆవిష్కరణ




హైదరాబాద్ మేజర్ న్యూస్ : హిమాలయ వెల్‌నెస్ తన ప్రసిద్ధ నీమ్ ఫేస్‌వాష్ 25 ఏళ్ల వారసత్వాన్ని కొనసాగిస్తూ, మొటిమలపై అవగాహన పెంపొందించేందుకు 'వరల్డ్ ఆఫ్ నీమ్' కార్యక్రమాన్ని తాజాగా ముంబైలో ప్రారంభిం చింది. భారతదేశంలో సుమారు 20 కోట్ల యువత మొటిమలతో బాధపడుతుండగా, ఎక్కువమంది ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అపోహలను తొలగించడం, సహజమైన పరిష్కారాలపై అవగాహన కల్పించడం ఈ ఈవెంట్ లక్ష్యం. డెర్మటాలజిస్ట్ డాక్టర్ రష్మి శెట్టి ఆధ్వర్యంలో ప్యానల్ చర్చ జరగగా, సినీ నటి నితాన్ని గోయల్ యువతను ప్రోత్సహిస్తూ, "పింపుల్స్ ఎదుగుదలలో భాగం మాత్రమే, దాచుకోవాల్సినవి కావు" అని అన్నారు. ఈ సందర్భంగా హిమాలయ కొత్త '5 పార్ట్స్ ఆఫ్ నీమ్' ఫార్ములేషన్ ఫేస్‌వాష్‌ను ఆవిష్కరించింది. మొటిమల నియంత్రణలో ఇది మరింత సమర్థవంతమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. హిమాలయ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, "చర్మ సంరక్షణ మృదువుగా, సమర్థవంతంగా ఉండాలి. కొత్త ఫార్ములా ఆ దిశగా మరో ముందడుగు" అని తెలిపారు. మార్కెటింగ్ డైరెక్టర్ రాగిణి హరిహరన్ ప్రకారం, జెన్ జెడ్ తరం సహజమైన, సైన్స్ ఆధారిత పరిష్కారాలను కోరుకుంటోంది, నీమ్ ఆ నమ్మకానికి ప్రతీక అని అన్నారు. ఈవెం ట్‌లో భాగంగా హిమాలయ 'పింపుల్ పాజిటివిటీ డే' ఉద్యమాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 5 లక్షలకుపైగా విద్యార్థులకు మొటిమలపై సరైన అవగాహన కల్పించేందుకు స్కూల్ ప్రోగ్రామ్ చేపట్టనుంది.

# వినాయక నిమజ్జనాలకోసం జవహర్‌నగర్‌లో బేబీ పాండ్ ఏర్పాటు

## పరిశీలించిన కార్పొరేటర్ దేదీప్య విజయ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా గణేశ్ మండపాల్లో పూజలందుకున్న అనంతరం నిమజ్జనానికి తరలివచ్చే వినాయకుల కోసం వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో కృత్రిమ కొలనును ఏర్పాటు చేశారు. సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో జీహెచ్ఎంసీ వారు ఈ కొలనును ఏర్పాటు చేయగా, డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, పార్టీ నేతలు ఈ బేబీ పాండ్‌ను శనివారం పరిశీలించారు.



బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలలో మాజీ కార్పొరేటర్ కాందూరి నరేందర్ ఆచార్య పాల్గొనే ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు షాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, సాయి గౌడ్, లచ్చా గౌడ్, రవి కృష్ణ, కోటేశ్వర్ రావు లు పాల్గొన్నారు.

# వినాయక పూజలో పాల్గొన్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 11 సి బ్లాక్ రోడ్డులో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపము వద్దకు ముఖ్య అతిథులుగా పాపి రెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై పూజలో పాల్గొని అన్న ప్రసాద కర్నూల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండలనీ కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, మాయ రాజయ్యా, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, మాయ బాలనర్సయ్య, తిరుపతి రెడ్డి, మల్లేశ్ యాదవ్, వంగూరి శరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, స్వామి, మల్ల రెడ్డి, కె వెంకట్ రెడ్డి, శ్రవణ్ గుప్త,గుమ్మాల దామోదర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రమేష్, సి వీ రమణా రెడ్డి, కూర జగదీశ్వర్, సాయి నాథ్ రెడ్డి, మహేష్, బట్టు నర్సింహ రెడ్డి, వీరచారీ, సత్యనారాయణ రెడ్డి, రవి, నరసింహ,లక్ష్మణ్,చెన్న కేశవరెడ్డి,శ్రీను మేస్త్రి,ప్రభాకర్,శ్రీకాంత్,మహిపాల్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గణనాధుడిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మౌలాలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ దర్శించుకున్నారు. ఆర్టీసీ కాలనీ, హనుమాన్ నగర్, ఎస్ పీ నగర్ లలో వినాయక మండపాలను ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకున్నా రు. సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ 27 ఇయర్స్ అధ్యక్షుడు నరసింహముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీ స్సులు తీసుకున్నారు. ఆయనను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని, ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు వెంకటేష్, షకీల్, సలీమ్, నరసింహ, మల్లేష్, జగదీష్, హరీష్, నాని, అరవింద్, నవీన్, రాజు, అభిలాష్, భరత్, దినేష్,మణి,తేజ, శ్రీకాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-CHIEF JUDICIAL MAGISTRATE : MEDCHAL MALKAJGIRI DISTRICT : AT KUSHAIGUDA
O.S.No. 561 OF 2025

Between :
Regula Srikanth Verma & another ... Plaintiffs
A N D
The All Concerned &another. ... Defendants

To
The All Concerned… Defendant No.1

Please take notice that, the above original suit is filed against you by the Plaintiffs, for declaration of legal heirs seeking to declare them as legal heirs of late Sri Regula Yadagiri, who died on 07-07-2024, before the Hon'ble Principal Senior Civil Judge-cum-Chief Judicial Magistrate, Medchal Malkajgiri District at Kushaiguda, and the above case stands posted to 17-09-2025, for appearance.

Therefore, if any person/persons having objection/objections or claims in this regard may appear/approach before the above Hon'ble Court on 17-09-2025 at 10:30 am. either in-person or through an advocate, failing which, the case will be heard and decided on merits in your absence.

CH.SRINIVAS,
ADVOCATE,
H.NO.1-9-277/15,
ADIKMET,
HYDERABAD.
Ph.No.9989710401.

**IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE:: RANGA REDDY DISTRICT :: AT L.B. NAGAR**
**G.W.O.P. No. 50 OF 2025**

**Between:**
1. Jeendru Venkat Reddy S/o. Jeendru Vidyasagar Reddy Aged about 45 years, Occ: Nil
2. Jeendru Srinitha Reddy D/o.Jeendru Venkat Reddy Aged about 12 years, Occ: Student, Petitioner No.2 is Minor, Represented by his father i.e., Petitioner no.1 Jeendru Venkat Reddy. Both are R/o. H.No. 11-13-1340, Margadarshi Colony, Road No.4, R.K. Puram, Near Ashtalakshmi Temple, Saroornagar, Ranga Reddy District.

**....Petitioners**

**And**

**All Concerned**

**....Respondent**

To,
**All Concerned**

**NOTICE**

Whereas the above named patitioners have filed above PETITION U/S. SECTION 8(2) AND 29 OF THE GUARDIANS AND WARDS ACT, 1890 to appoint petitioner no.1 as legal guardian of the minor child and permit the petitioner no.1 to alienate the Minor's Property in the below schedule by way of registering a sale deed in favour of prospective purchasers on behalf of his minor child by name Jeendru Srinitha Reddy D/o.Jeendru Venkat Reddy in respect of the schedule property i.e., All that the piece and parcel of open plot no.7 EASTERN PART, admeasuring 260 square yards its Equivalent to 217.38 Sq. Mtrs., in Survey No.232 situated at Pasmamla Village, Abdullapurmet Mandal (ertswhile Hayathnagar Mandal) Ranga Reddy District.

**SCHEDULE OF PROPERTY**

That the piece and parcel of open plot no.7 EASTERN PART, admeasuring 260 square yards its Equivalent to 217.38 Sq. Mtrs., in Survey No.232 situated at Pasmamla Village, Abdullapurmet Mandal (ertswhile Hayathnagar Mandal) Ranga Reddy District bounded by :**NORTH ::** 25 Wide Road, **SOUTH ::** Plot no.6, **EAST ::** Plot no.8, **WEST ::** Plot no.7 Western part.

The above said matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble Court on 11-09-2025 at 10: 30 A.M., either in person or through an advocate duly instucted by you, with all relevant documents, failling which the matter will be decided on merits in ex-parte.

**( BY ORDER OF THE COURT)**

**BANDI NARESH**
ADVOCATE
Office At: 4-2-86, Old Road,
Hayathnagar, R.R District
**9985771982**

# రాష్ట్రస్థాయిలో ఇస్కాన్ వారి వక్తృత్వ పోటీలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇస్కాన్ వారు వాతావరణం మార్పులపై వకృత్వ పోటీలను నిర్వహిస్తున్నామని ఇస్కాన్ కూకట్పల్లి అధ్యక్షుడు మహాస్రృంగ దాసు వెల్లడించారు. ఈ మేరకు ఆయన శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ లో ఇతర సభ్యులతో కలిసి మాట్లాడారు. విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ ల్లో ఏదైనా భాషలో తమ సమాచారాన్ని రికార్డు చేసి మెయిల్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా పంపవచ్చునని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయిలో మొదటి ముగ్గురు విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేయబడతాయన్నారు. మొదటి బహుమతి రెండు లక్షలు, రెండో బహుమతి ఒక లక్ష, మూడో బహుమతి 50 వేలు గా అందిస్తామన్నారు. ప్రవేశ రుసుము మినహాయింపుతో విద్యార్థులకు చక్కని అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పదివేల విలువైన కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేస్తామన్నారు. ఈ పోటీలను తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా బోర్డు మద్దతుతో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పోటీలు వచ్చే నెల సెప్టెంబర్ మొదటిన ప్రారంభమై నెలాఖరి వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ రికార్డులను మహాశ్రింగు. దాసఏజిమెయిల్ . లేదా 96526 75 974 లకు పంపించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోటీలకు చెందిన పోస్టర్ ను ఇతర సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

# శేరిలింగంపల్లిలో గణనాథులను దర్శించుకున్న పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోకవర్గంలోని పలు డివిజన్ లు మియాపూర్ డివిజన్,గచ్చిబౌలి డివిజన్,కొండాపూర్ డివిజన్ లలో కాలనీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో గణనాథులను పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో స్థానిక కాలనీ వాసులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కెఎఫ్ఆర్సీ ఆధ్వర్యంలో ఆధునాత సాంకేతికతలపై చర్చ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :అధునాతన సాంకేతికలపై వైద్యులు దృష్టి పెట్టాలని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ డా. భాస్కర్ రావు అన్నారు. శనివారం కిమ్స్ హాస్పిటల్స్కి అనుబంధంగా ఉన్న కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసర్చ్ సెంటర్ ఆధ్వర్యం లో "ట్రాన్స్లేషనల్ రీసర్చ్, జనోమిక్స్ ఎమర్జింగ్ టెక్నాలజీస్" అనే అంశంపై ఒకరోజు సింపోజియం సదస్సు 2025 ని కిమ్స్ హాస్పిటల్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిశోధనలు నేరుగా ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా ఉండాలని పేర్కొన్నారు. కెఎఫ్ ఆర్ సీ అనేది స్టెమ్ సెల్ ఆధారిత పునరుత్పత్తి వైద్యం, బయోమార్కర్ డిస్కవరీ, లిక్విడ్ బయాప్సీ, మాలిక్యూలర్ జనెటిక్స్, టెలిరేడియాలజీ న్యూరోబయాలజీ రంగాల్లో విశేష పరిశోధనలు నిర్వహిస్తున్న స్వతంత్ర పరిశోధనా సంస్థ. ప్రస్తుతం మెడికల్ డివైసుల రంగంలో కూడా అడుగుపెట్టేందుకు కె ఎఫ్ ఆర్ సీ సిద్ధమవుతోంది. అత్యాధునిక, వైద్య పరిష్కారాలను ప్రజలకు అందించడమే కె ఎఫ్ ఆర్ సీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సయ్యదా నిర్వాహకురాలిగా వ్యవహరించారు.కె ఎఫ్ ఆర్ సీ ఛైర్మన్ డా. వి. భుజంగరావు మాట్లాడుతూ కె ఎఫ్ ఆర్ సీ జరిపే పరిశోధనలు గురించి వివరించారు. అలాగే తాము జరిపే పరిశోధనలు రోగులకు వారి వెల్ఫేర్ కోసం ఉపయోగపడుతాయన్నారు. ముఖ్యంగా 1000 మందికి పైగా చూపులేని వారి కోసం కె ఎఫ్ ఆర్ సీ తయారు చేసిన తయారు చేసిన స్మార్ట్ దృష్టి కళ్లజోడులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సింపోజియంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డా. జి.ఎన్. రావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడాతూ ట్రాన్స్లేషనల్ రీసర్చ్ వైద్య రంగానికి ఎంత ముఖ్యమో వివరించారు. ఆరోగ్య సంరక్షణలో పరిశోధన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆయన వైద్యులు కూడా వైద్య పరిశోధనలో పాల్గొనడం ద్వారా



అనేక వ్యాధుల సమస్యల పరిష్కారాలు త్వరగా మరియు మెరుగుగా కనుగొనవచ్చని ముఖ్యంగా ప్రతిపాదించారు. కె ఎఫ్ ఆర్ సీ లో జరుగుతున్న పరిశోధనలు భవిష్యత్తులో సమర్థవంతమైన మరియు అందుబాటులో ఉండే చికిత్సలకు దారి తీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కిమ్స్ హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సుభాష్ కౌల్లి ఈ సదస్సులో పాల్గొని, ఖచ్చితమైన వైద్య పద్ధతుల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఈ సదస్సులో సుమారు 100 మంది పాల్గొన్నారు. వైద్యులు, పరిశోధకులు, పీజీ/అండర్గ్రాడ్యుయేట్ విద్యార్థులు తమ పరిశోధన ఫలితాలను ఒరల్ పోస్టర్ ప్రెజెంటేషన్ల ద్వారా ప్రవేశపెట్టారు. కిమ్స్ హాస్పిటల్స్ సీనియర్ వైద్యులు కూడా ప్రస్తుత వైద్య రంగ అభివృద్ధులపై తమ పత్రాలను సమర్పించారు. ముఖ్యంగా ప్రిసిషన్ మెడిసిన్, లిక్విడ్ బయాప్సీ ద్వారా క్యాన్సర్ నిర్వహణ, మరియు ఏఐ ఆధారిత వైద్య వినియోగాలపై చర్చలు చోటు చేసుకున్నాయి.

# ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకున్న జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ దంపతులు





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఖైరతాబాద్ గణేశుడినీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. 69 అడుగులతో నిర్మించిన శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతికి ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక లు సంయుక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఖైరతాబాద్ విఘ్నేశ్వరుడి వద్ద బారికేడ్లు, క్యూలైన్ లు,భద్రతా ఏర్పాట్లను కమిషనర్ ఆర్ వి కర్ణన్ పరిశీలించారు.రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు మహాగణపతిని దర్శించుకునేందుకు వస్తున్నందున దర్శనం సజావుగా ,వేగంగా జరిగేలా చూడాలని నిర్వాహకులను, అధికారులకు సూచించారు.

## గణనాథులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి ఎస్ జి టవర్స్, బృందావనం కాలనీ, ఆదర్శ నగర్ కమిటీ హాల్, రాజీవ్ గృహకల్ప, రైల్ విహార్ మరియు తదితర కాలనీలలో వినాయక మండపాలలో ప్రతిష్టించిన ఘనాథులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలను కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ ఎల్లవేళలా ఆ గణనాథుని ఆశీస్సులు కలిగి ఉండేలా ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ సోమదాస్ , సీనియర్ నాయకులు లక్ష్మీ నారాయణ గౌడ్ , %జూఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎస్ జి టవర్స్ కమిటీ బొబ్బిలి రాజు యాదవ్, సుజిత్, సుభాష్ రాథోడ్, నిరంజన్, రవి, వెంకటేష్ ముదిరాజ్, చందు, సుజిత్, రఘు చారి, వినయ్ గౌడ్, అవినాష్, సాయి, రేవంత్, మహిళలు స్వరూప, సత్యవతి, లక్ష్మి, ఆయా కాలనీల వినాయక మండప కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు



మియాపూర్ ,మేజర్ న్యూస్ :మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ, గ్రీన్ వ్యాలీ అపార్ట్మెంట్ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలను కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ ఎల్లవేళలా ఆ గణనాథుని ఆశీస్సులు కలిగి ఉండేలా ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుప్రజా, జేఎం శివ శంకర్, విజయ్ కుమార్, రాకేష్ సింగ్, జి బాబు రావు, శశికాంత్, ప్రణవ్ సాయి, రాజశేఖర్, సాయి కాంత్, గణేష్, గ్రీన్ పి అపార్ట్మెంట్ వాసులు, కిరణ్, అరుణ్, సురేష్, రాజశేఖర్, ఫణి, నరేష్, మధు, వీరేంద్ర, మణి, చంద్రశేఖర్, రామంజున్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని పూజా కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్ద గోని లక్ష్మీప్రసన్న దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మద్ది చైతన్య రెడ్డి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ రెడ్డి , చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, దీక్షిత్ రెడ్డి ,గోపాల్ గౌడ్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

# కోర్టు తీర్పుపై ధన్వంతరి బాధితుల హర్షం

## ధన్వంతరి బాధితుల ఫోరం అధ్యక్షుడు గిరిప్రసాద్ శర్మ




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ కేసులో నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు వెల్లడించిన తీర్పు పట్ల ధన్వంతరి బాధితుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది. అందుకు సహకరించిన సీసీఎస్, పోలీసులకు ఫోరం అధ్యక్షుడు గిరిప్రసాద్ శర్మ ధన్యవాదాలు తెలిపారు. శనివారం బషీర్ బాగ్ దేశో ద్దారాక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు ఎం.విజయ్ కుమార్, కృష్ణ మూర్తి, రామచంద్రం, శ్రీనివాస సాయి, పద్మ తదితరులతో కలిసి గిరిప్రసాద్ శర్మ మాట్లాడారు. ధన్వంతరి సంస్థ అధినేత కమలాకర్ శర్మ 1500 మంది బాధితుల నుండి అధిక వడ్డీలు ఆశచూపి కోట్లలో డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై సీసీఎస్, పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడు కమలాకర్ శర్మ ఆస్తులను అమ్మి బాధితులకు డబ్బులు చెల్లించాలని నాంపల్లి న్యాయస్థానం ఈనెల 29 తీర్పు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇటువంటి వైట్ కాలర్ కేసులలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరగాలంటే, సీసీఎస్ పోలీసులకు స్వయం ప్రతిపత్తి అధికారాలు ఇవ్వాలని రాష్ట్ర డిజిపిని కోరారు. ఈ సమావేశంలో బాధితులు విజయకుమార్ మామిళ్ళపల్లి, గిరి పసాద్ శర్మ, పద్మ, కృష్ణమూర్తి ,రామ్ చద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి





బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో గణేష్ మండపంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, ఉపాధ్యక్షుడు రవీందర్, సీనియర్ సలహాదారులు సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్, సింఘానియా, ఆర్గనైజర్ సెక్రటరీ,ఆంజనేయులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఓల్డ్ ఏజ్ హోమ్‌లో షఫీక్ రెహమాన్ జన్మదిన వేడుకలు

**- సుమారు 200 మందికి అన్నదానం - జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఓల్డ్ ఏజ్ హోమ్ సభ్యులు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ కాలనీ సర్దార్ పటేల్ నగర్ లో గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో బాషా రెండవ కుమారుడు షఫిక్ రెహమాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గీతాంజలి మోడల్ హై స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు షఫిక్ రెహమాన్ స్వీట్లు పంచిపెట్టి, ఆశీర్వాదం తీసుకున్నాడు. అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులు మధ్య కేక్ ను కట్ చేసి, 180 మంది వృద్దులకు భోజనాలు వడ్డించి, స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ శ్రీనివాస్ వృద్ధుల తరుపున బాలుడికి సుఖ సంతోషాలతో జీవించాలని రానున్న రోజుల్లో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాషా కుమారుడు షారీఖ్ ఇక్బాల్, కుమార్తె మెహ్రూఖ్, విలేకరులు క్రాంతి కుమార్, నర్సింహా, హేమంత్ సాగర్, శ్యామ్ సుందర్ , బాల కృష్ణ, సద్దాం హుస్సేన్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో

## భక్తి శ్రద్ధలతో గణపతి హోమం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా వెంగళరావునగర్ ప్రధాన దారిలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం అత్యంత భక్తి శ్రద్ధల మధ్యన గణపతి హోమం నిర్వహించారు. ఆలయ ఈవో గుమ్మడిదల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ హోమం, తదితర పూజాది కార్యక్రమాలకు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## హాథీ రాంజీ మఠం భూములను కాపాడాలి



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : తిరుపతిలోని హాథీ రాంజీ మఠానికి చెందిన భూములను, ఆస్తులను కేంద్ర ప్రభుత్వం పరిరక్షించాలని బంజారా నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ , బంజారా గాంధీ రవీంద్ర నాయక్ ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. హాథీ రాంజీ మఠాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్న అధికారులపై ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దుశ్చర్యలపై ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం లకు లేఖ రాసిన సమాధానం లేదని వాపోయారు. ఈ ఆస్తులను పరిరక్షించి బంజారాల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. అంతేకాకుండా ఇటీవల బంజారా, లంబాడి జాతులను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని మాజీ ఎంపీ స్వయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కోర్టుల్లో కేసులు వేయడం దుర్మార్గం అన్నారు. బంజారాలకు రిజర్వేషన్ కల్పించిన ఇందిరాగాంధీ, రాష్ట్రంలో రిజర్వేషన్లను పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు తాము రుణపడి ఉంటామని అన్నారు. బంజారాల మొత్తం ఆస్తులు కొల్లగొడుతున్న వ్యక్తులపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బంజారా నాయకులు జగన్ నాయక్, గౌరవ అధ్యక్షులు రాజు నాయక్, రవి నాయక్, కళ్యాణ్ నాయక్, గోపాల్ నాయక్ , రామ్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్ పరిధిలోని సుధానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుడి మండపంలో ప్రత్యేక పూజకు స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ఆమెను శాలువాతో సన్మానించారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

## షేక్‌పేట్ ఓయూ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : షేక్‌పేట్ ఓయూ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ అన్నే శ్రీనివాస్ రావు మంత్రిని ఘనంగా సన్మా నించారు. స్థానికులు తమ సమస్యలను మంత్రికి వివరించగా, వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఓయూ కాలనీ పరిధిలో సీసీ రోడ్, ఓపెన్ జిమ్ వంటి పనులకు శ్రీకారం చుట్టగా, మొత్తం రూ.1 కోటి 24 లక్షల రూపాయల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు నవీన్ యాదవ్, అజారుద్దీన్, స్థానిక కార్పొరేటర్ రషీద్ ఫరాజుద్దీన్ పాల్గొన్నారు. అనంతరం వినాయక మండపాలు, వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రిని ఆలయ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన గణేష్ మండపాలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, ప్రజలు అందరూ గణనాథుని ఆశీస్సు లు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలనే ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నెరిగొండ జగదీష్ గౌడ్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మండలి చిన్నా యా దవ్, జీకే హనుమంతురావు, హేమంత్ పటే ల్, అరుణ్ రావు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## గణనాథుని సన్నిధిలో సామూహిక కుంకుమార్చన



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా రాజీవ్‌నగర్ కాలనీ గణేశ్ మండపం వద్ద ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారు 200 మందికి పైగా మహిళలు ఈ కుంకుమార్చన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాంకర్స్‌కు అవార్డులు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ 23వ వార్షికోత్సవ వేడుకలు త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ఘనంగా నిర్వహించారు.,టీవీ యాంకర్స్ కు అవార్డులను ప్రధానం చేశారు.పురస్కార గ్రహీతలు వీరే : కే.పవన్ కుమార్ గాయత్రి గోపిశెట్టి పి.స్వర్ణ ప్రియ పి.కార్తీక్ బి.రేచెల్ యామిని నూరి జమీమా మహమ్మద్ నిఖత్ వరలక్ష్మి శృతి మోత్కూరి సీహెచ్ మాధవి గ్రేసీ ఝాన్సీ రాణి ఎన్ సాధిక సిద్దు సునీత ప్రసూన గీతిక సంజన షాలిని...పురస్కారాలను అందుకున్నారు. పి.విజయ బాబు డా. చల్లా రాజ శేఖర్ రెడ్డి డా. ఎం కే రాము సి.రామకృష్ణ రేలంగి నర్సింహారావు లంకా లక్ష్మీ నారాయణ ఆర్.శ్యాం సుందర్ వీ.వెంకట్రావ్ జీ.హనుమంత రావు వాకిటి రాంరెడ్డి జే. రేణుకా ప్రభాకర్– అతిధులుగా పాల్గొన్నారు.ఎం ఎ హమీద్ లోకం కృష్ణయ్య జీ.మోహన కృష్ణ కే.సాహితీ అనన్య రెడ్డి పాల్గొన్నారు.

# కళలు, సంస్కృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు
- భక్తిభావం రసజ్ఞం
- శ్రీరామ కథా సౌరభం





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 30 : కళలు సంస్కృతి ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు అన్నారు. ప్రాచీన ఇతిహాస ఆదికావ్యం శ్రీమద్రామయణంలోని వివిధ ఘట్టాలను కూచిపూడి నృత్యాంశాలుగా ప్రదర్శించి భక్తిభావన్ని చాటిచెప్పారని ఆయన ప్రశంసించారు. భారతీయ విద్యాభవన్ లో పద్మశ్రీ డాక్టర్ జి.పద్మజారెడ్డి నిర్వహిస్తున్న ప్రణవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి అకాడమీ సంస్థ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ప్రముఖ నాట్యగురు డాక్టర్ జి.పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో శిష్య బృందం ప్రదర్శించిన రామకథా సౌరభం విశేషంగా ఆకట్టుకుంది. ఆయా ఘట్టాలకు అనుగుణంగా ఐదుగురు శ్రీరాముడు పాత్రను పోషించగా మరో ఐదుగురు నర్తకులు సీత పాత్రను ధరించి అలరించారు. దాదాపు 110 మందకి పైగా శిష్యులు ఆయా కీర్తనలు పాటలకు అనుగుణంగా చక్కగా లయాత్మకంగా కూచిపూడి శైలిలో రామాయణం కళ్ళకు కట్టేలా ప్రదర్శించారు. రామాయణం శ్రీరాముని జీవితం, సీతా స్వయంవరం, సీతా రాముల కళ్యాణం, వనవాసం, సీతా అపహరణం, రామ రావణ యుద్ధం, రాముడి పట్టాభిషేకం ఇలా రామాయణం అంతా ఆయా నృత్య కళాకారులు ప్రదర్శించిన తీరు చూడ ముచ్చటగా సాగింది. రామాయణ ధర్మం, ప్రవర్తనా విధానాలు, మానవ సంబంధాలు, నీతి నిజాయితీ, త్యాగాలు ప్రేక్షకులకు స్ఫూర్తినిచ్చాయి. పద్మజారెడ్డి అద్భుతమైన నృత్య దర్శకత్వం కీర్తనల కూర్పు, చక్కటి ఆహార్యం రంగోద్దీపనం వెరసి రామాయణం వైభవంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, ఆంధ్రప్రదేశ్ ఆప్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రేఖా రాణి, తెలుగు యూనివర్సిటీ అకాడమిక్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ వనజా ఉదయ్ ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ దీపారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు రాజశేఖర్ రెడ్డి, మిసెస్ ఇండియా సుష్మ ముప్పిడి, మదన్ మోహన్ రెడ్డి (న్యూ ఢిల్లీ), డా. మహ్మద్ రఫీ, మినిస్ట్రీ డిఫెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేష్ రెడ్డి, జి. శ్రీనివాసరెడ్డి, జి. ప్రణవ్ రెడ్డి తదితరులు పాల్గొని పద్మజారెడ్డిని అభినందించి వారి శిష్యులను ప్రశంసించారు. కనుల పండువగా సీతా రాముల కళ్యాణం, చరితం ప్రదర్శించారని, రామాయణం మొత్తం రెండు గంటల్లో ఒక దృశ్య కావ్యంలా ప్రదర్శించడం పద్మజారెడ్డికే సాధ్యం అంటూ అభినందించారు. నాట్య గురువు పద్మజా రెడ్డిని సత్కరించారు. శిష్యులకు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు ప్రదానం చేశారు.

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రాయారావు విశ్వేశ్వర్ రావు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 30 : పాటల రచయిత, స్వరకర్త, గాయకుడు రాయారావు విశ్వేశ్వర రావు 2019 నుండి 2025 వరకు ఏడు సంవత్సరాలు నిరంతరం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహం గురించి పాటలు రాసి స్వర రచన తనే చేయడం ద్వారా ప్రతిభ ప్రదర్శించారని ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ సంస్థ వారు గుర్తించి సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ధ్రువీకరణ పత్రం అందించారు. స్నేహితుల రోజున ప్రతిఏటా స్వీయ రచనతో పాటు స్వరకల్పన చేసి ప్రతి పాటను తగిన వీడియో చేసి రాయా రవ్ విషు యూ ట్యూబ్ ఛానెల్ లో రిలీజ్ చేసిన ఏకైక వ్యక్తిగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ శంకర్ నారాయణ ఆర్. వేణుగోపాలరావు పాల్గొన్నారు.

# గణేశోత్సవానికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి ఆహ్వానం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి హను మాన్ నగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకు ని తమ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించ బోయే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభానికి రావాలని బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు సాయికిరణ్, శివ కుమార్ లు కోరారు. శనివారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు భాగ్యనందరావు, అమీనుద్దీన్, సాధిక్, గౌలికర్ దినేష్ పాల్గొన్నారు.



# మిసెస్ ఇండియా 2025 కిరీటాన్ని ధరించిన, మీను సింగ్ గ్రేహ్లక్ష్మి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ కు చెందిన ఇంజనీర్, సామాజిక కార్యకర్త మరియు మోడల్ మీను సింగ్ న్యూఢిల్లీలోని మయూర్ విహార్‌లోని క్రౌన్ ప్లాజాలో జరిగిన ఒక అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో గ్రేహ్లక్ష్మి మిసెస్ ఇండియా 2025 కిరీటాన్ని పొందారు. ఈ ప్రతిష్టాత్మక పోటీని భారతదేశంలోని ప్రముఖ మహిళా పత్రిక గ్రేహ్లక్ష్మి నిర్వహించింది, ఇది 35 సంవత్సరాల స్త్రీత్వాన్ని జరుపుకునే వారసత్వాన్ని కలిగి ఉంది. కిరీటంతో పాటు, మీను రెండు ప్రత్యేక బిరుదు లను కూడా గెలుచుకుంది – లా పింక్ నేచురల్ స్కిన్‌కేర్ సమర్పించిన "రేడియంట్ స్కిన్", "బెస్ట్ డ్రెస్డ్". తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, మీను సింగ్ ఇలా అన్నారు:"ఈ కిరీటాన్ని ధరించడం నాకు చాలా గౌరవంగా కృతజ్ఞతగా అనిపిస్తుంది. నాకు, ఇది కేవలం వ్యక్తిగత విజయం కాదు,స్ఫూర్తినిచ్చే సాధికారత కల్పించే బాధ్యత. అర్థవంతమైన సామాజిక ప్రభావాన్ని సృష్టించడానికి మహిళా సాధికారతకు దోహదపడటానికి నేను ఈ వేదికను ఉపయోగించాలనుకుంటున్నాను"

# ఇదేం తీరు

**ఉస్మాన్ సాగర్ లోనికి ప్రవేశం లేదంటూ అడ్డుకట్ట**

**జర్నలిస్టులను లోనికి పంపించని వెంకట ప్రణీత్ డెవలపర్స్**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 30( మేజర్ న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో కొలువైన ఉస్మాన్ సాగర్ కుంట లోకి ప్రవేశం లేదంటూ వెంకట ప్రణీత్ డెవలపర్స్ అడ్డుకుంది. హైడ్రా ఆదేశాల మేరకు శనివారం ఇరిగేషన్, రెవెన్యూ శాఖ లు డీజీపీఎస్ సర్వే నిర్వహించింది. అయితే సర్వే వివరాలు కవర్ చేసేందుకు జర్నలిస్టులు ప్రయత్నం చేయగా చెరువును ఆక్రమించిన వెంకట ప్రణీత్ డెవలపర్స్ లోనికి రాకుండా అడ్డుకుంది. దీనితో డీజీపీఎస్ సర్వే జరుగుతున్న విధానం జర్నలిస్టులు ప్రజలకు చేరవేయకుండా అడ్డుకట్ట పడింది. ఉస్మాన్ సాగర్ కుంట పై భాగం, కింది భాగం లోని సర్వే నెంబర్లలో దాదాపు 70 ఎకరాల భూములను కొనుగోళ్లు చేసి అందులో వెంకట ప్రణీత్ డెవలపర్స్ దాదాపు 700 విల్లాలను నిర్మిస్తుంది. ఈ క్రమంలో సర్వే నెంబర్ 203 లో కొలువైన ఉస్మాన్ సాగర్ ను దాదాపు ఆక్రమించింది. 6- 10 ఎకరాలు ఉన్న ఉస్మాన్ సాగర్ వెంకట ప్రణీత్ డెవలపర్స్ కుట్రకు దాదాపు 4 ఎకరాలకు కుంచించుకు పోయింది. ఇక బఫర్ కూడా ఆక్రమించింది. అంతేకాక ఉస్మాన్ సాగర్ నాళాలు, 204 లో ఉన్న సీలింగ్ భూమి,214 లో ఉన్న ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించిదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఎక్కడ తమ కుట్ర కోణం బయట పడుతుందేమోనని ఆందోళన చెందిన వెంకట ప్రణీత్ డెవలపర్స్ ఉస్మాన్ సాగర్ కుంట వద్ద జరుగుతున్న డీజీపీఎస్ సర్వే విధానం తెలుసుకోకుండా అడ్డుకుంది. వాస్తవానికి ప్రైవేట్ సర్వే నెంబర్లో చెరువులు, కుంటలు నాళాలు కాలువలు ఉన్నప్పటికీ ఇరిగేషన్ చట్టం ప్రకారం అవి ప్రభుత్వానికి చెందుతాయి. ఈ లెక్కన ఉస్మాన్ సాగర్ కుంట ప్రభుత్వానిదే కానీ వెంకట ప్రణీత్ డెవలపర్స్ ది కాదని తెలుసుకోవాలి. ప్రభుత్వానిదైతే అది ప్రజా ఆస్తిగానే పరిగణించాల్సి ఉంటుంది. కాబట్టి ఉస్మాన్ సాగర్ కుంట వద్ద కు అన్ని వర్గాల ప్రజలకు వెళ్ళే హక్కు ఉందని ఈ మేరకు హైడ్రా తో పాటు ఇరిగేషన్ రెవెన్యూ శాఖ లు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

# జలమండలి ఈడీ సమీక్ష సమావేశం

**వర్షపు నీరు సంరక్షణ , ఇంకుడు గుంతల నిర్మాణం ఎస్టిపి రీసైక్లింగ్ పై సమీక్ష**




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ జిహెచ్ఎంసీ అదనపు కమిషనర్ సుబ్రద్రతో కలిసి జూబ్లీహిల్స్‌లోని జలమండలి థీమ్ పార్క్‌లో జలమండలి.. జిహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కుల్లో వర్షపు నీటిని సంరక్షించేందుకు ఇంకుడు గుంతలు నిర్మాణం, ఉద్యానవనాల్లో ఎస్టి పి రీసైకిల్ వాటర్ వినియోగంపై చర్చించారు. ప్రధానంగా జిహెచ్ఎంసీ ప్రతినిధులు ప్రాథమిక దశలో ఒక్కో సర్కిల్‌కు ఒక్క పార్క్ చొప్పున 30 పార్కులను గుర్తించి ఇంకుడు గుంతలు నిర్మాణాన్ని చేపట్టేందుకు అంగీకరించారు. అలాగే పార్కుల్లో శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని కూడా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు పద్మజ, కిరణ్ కుమార్ , జీఎంలు జిహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



# షేక్ పేట్ డివిజన్‌లో సీసీ రోడ్ల ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : షేక్ పేట్ డివిజన్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు, అజారుద్దీన్, జోనల్ కమిషనర్ అనురాగ్, డీసీ సమ్మయ్య, ఈఈ విజయ్, డీఈ హరిరామ్, ఏఈ మోహన్‌రావు, సుగ్నా, అలాగే కార్పొరేషన్ చైర్మన్లు ఎనుగు రవీంద్రరెడ్డి, అజమతుల్లా, ఫహీమ్, నవీన్‌యాదవ్ పాల్గొన్నారు. డివిజన్ అధ్యక్షుడు డి. సత్యనారాయణతో పాటు నాయకులు నిజాం, జ్యోతి, అఫ్రోజ్, రాజు, సోని, స్వరూప, మక్బుల్, ఒమర్, రమేష్, శేఖర్, రఘు, బాలూ, లడ్డూ మరియు పలువురు పాల్గొన్నారు. ఓసీ



కాలనీ, డ్రీమ్ వ్యాలీ కాలనీలకు సీసీ రోడ్ల నిర్మాణానికి రెండు కోట్ల నలభై మూడు లక్షల ఇరవై వేల రూపాయలు మంజూరు చేయబడింది.

## వినాయక మండపాన్ని దర్శించుకున్న కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రశాంత్ నగర్ మంజు శంకర అపార్ట్ మెంట్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కు మార్ దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొ న్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోరి.సత్యమూర్తి, బాబు, కాలనీ వాసులు సుబ్రమణ్యం, రామకృష్ణ, జయప్ర కాష్, ఆర్ వీ ప్రసాద్, స్వామి,అశోక్, చంద్ర శేఖర్,మారియో,శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని పూజకు రావాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో వీర శివకర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండ పంలో ప్రత్యేక పూజా కార్యక్రమానికి హజరు. కావాలని కోరుతూ శనివారం అసోసియేషన్ సభ్యులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేం దర్ ను కలిసి పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్, అసోసియేషన్ సభ్యులు కార్తీక్, వగ్గు నిఖిల్ గౌడ్, ధీరజ్, శివకుమార్, సంతోష్, గౌలికర్ రాకేష్, సంతోష్ తదితరు లు పాల్గొన్నారు



సాయి అపార్ట్ మెంట్స్ లో గణేషు నకు ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు!:ముషీరాబాద్ మేజర్ న్యూస్



సంఘంవాలా టీం గణేః వేడుక అన్నానగర్ లో ప్రత్యేక పూజలు! :ముషీరాబాద్ మేజర్ న్యూస్



యూసఫ్ గూడా డివిజన్ కృష్ణనగర్ సి బ్లాక్ లో వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాగంటి వజ్రనాథ్. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్

# విఘ్నేశ్వరుని దర్శించుకున్న జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఆల్విన్ కాలనీ పేస్ 2 , పీజేఆర్ నగర్, జయశంకర్ కాలనీ మహంకాళి నగర్ రాజీవ్ గాంధీ నగర్ వినాయక నవరాత్రుల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరేళ్ల శ్రీనివాస్, పట్వారీ శశిధర్ తో కలిసి జిల్లా గణేష్ నేత పాల్గొని గణేష్ పూజలు పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులు అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్, రాజు, అనిత, కృష్ణారెడ్డి, గుడ్ల ఆరిన, రవి, మజర్ ,మురళి, బాబ్జి, సూరిబాబు, దుర్గ, లాలన్ సాయి, కార్తీక్, వెంకటకృష్ణ, రెహమాన్, షఫీ, ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేటర్ సునీత యాదవ్ చొరవతో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి చౌరస్తాలోని ఏఎంఆర్ మాల్ దగ్గర రోడ్డు మరమ్మత్తు పనులను స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకి అధ్వానంగా తయారైన ప్రధాన రహదారులను మర మ్మత్తులు చేయాలని గత వారం క్రితమే తాను, మల్కాజిగిరి డీసీ జకియా సుల్తానా ను కలిసి కోరానన్నారు. తన అభ్యర్థన మేరకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ లోని పలుచోట్ల ప్రధాన రహదారు లకు మరమ్మతులు చేపట్టారని కార్పొరేటర్ సునీత యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మౌలాలి డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జై మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దండు బోయిన శ్యామ్ గంగాధర్ యాదవ్ నివాసం లో ఏర్పాటు చేసిన గణపతి మండపం లోని ఘన నాధుడు విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. బి. ఆర్. ఎస్. నాయకులు వజ్రనాథ్ స్వామి వారికీ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ను చేశారు. ఈ కార్యక్రమం లో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్, సభ్యులు ఆంజనేయులు, శ్యామ్ చౌదరి, శైలేష్, సాయి కృష్ణ, చంద్ర శేఖర్ రెడ్డి, కైలాష్, సత్య సాయి తేజ, ప్రశాంత్, మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమాజిగూడ /మేజర్ న్యూస్

## మ్యూజికల్ డ్యాన్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

### విజేతలకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా రాజీవ్‌నగర్ కాలనీ గణేశ్ మండపం వద్ద ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన సంగీత నృత్య పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీల్లో సుమారు 50 మందికి పైగా కాలనీ బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొని చక్కటి ప్రదర్శనతో అందరినీ అలరించారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాటలు మధురం..మధురం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కనులలో నీ రూపం మనసులో నీ గీతం కదలాడే..నల్ల వాడే అమ్మమ్మ అల్లరి పిల్లవాడే..ప్రియతమా నన్ను పలకరించు ప్రణయమా....ఆనందో బ్రహ్మ ..నీ పేరె ప్రేమ నా పేరు ప్యార్!...అఖిలాండేశ్వరి ..కనులు మూసినా కనులు తెరిచినా కలలు ఆగవేల?!.. .తదితర పాటలను సింగర్స్ పాడారు.సింగర్స్ వేరే-పార్వతి వినయ్ జయ లక్ష్మి చిన్నా రాజ్ అమృతవల్లి ఎం ఎల్ రాజు ప్రసాద్ సరోజ రమ వాసు మల్లాది ఉష మధుసూదన్ పార్వతి సోమయాజులు పాటలు పాడారు.

స్వర ఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవా సమితి 5వ వార్షికోత్సవం- పద్మ భువన రాగాలు ప్రథమ వార్షికోత్సవం త్యాగరాయ గానసభలో నిర్వహించారు.భువన రాధ సింగర్ బహు గళ గాయని సంస్థ వ్యవస్థాపకులు ఈ వేడుకను నిర్వహించారు.

## వినాయక మండపాలను దర్శించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొల్పిన వినాయక మండపాలను శని వారం డివిజన్ కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ దర్శించుకున్నారు. మారుతీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో వినాయకుడు, సర్దార్ పటేల్ నగర్ లోని సాయిబాబా దేవా లయం వద్ద గణేశు ని మండపాలలో స్వామి వారికి ప్రత్యేక పూజ అనంతరం ఆయన, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# మాదకద్రవ్య రహితంగా ఉంటామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి

## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు , వాటికి దూరంగా ఉంటామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యమై, సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనమందరం మాదకద్రవ్య రహితంగా ఉండాలి , ఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలన్నారు. హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, పి జి ఆర్ డి సి హాల్ లో శనివారం ఓయూ, కాలేజ్ ఆఫ్ లా మరియు విజన్ 2047 పిఎఫ్ లు సంయుక్తంగా "భారతదేశంలో మాదకద్రవ్య దుర్వినియోగాన్ని ఎదుర్కోవడం: చట్టపరమైన %ఽ% విధాన దృక్పథాలు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు విజన్ 2047 పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జి. హరిచరణ్ అధ్యక్షత వహించగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యక్తి, వారి కుటుంబం, సమాజం మరియు దేశంపై ప్రభావం చూపుతుందని, మాదకద్రవ్యాలపై ఆధారపడిన పదార్థాల డిమాండ్‌ను నివారించాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల కట్టడికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని చెప్పారు. 2047 నాటికి మాదకద్రవ్య రహిత దేశాన్ని సాధించడానికి దేశ పౌరులందరూ కృషి చేయాలన్నారు. డాక్టర్ జి. హరిచరణ్ మాట్లాడుతూ యువత ఏ దేశానికైనా శక్తి అని, యువత శక్తి సమాజం మరియు దేశం అభివృద్ధిలో ముఖ్యమైన సహకారాన్ని కలిగి ఉంటుందని, ఈ సదస్సు యువతకు అవగాహన కల్పించడం, మాదకద్రవ్య దుర్వినియోగం మరియు దాని ఆరోగ్య ప్రభావాలు, చట్టపరమైన అంశాలు మరియు శాంతిభద్రతల సమస్యల గురించి అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించబడిందని తెలిపారు. ఈ సదస్సులో ఓయూ కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాంప్రసాద్, ప్రొఫెసర్ రత్నాకర్ రావు, ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వర్లు, విజన్ 2047 పిఎఫ్ కోశాధికారి రాజేందర్ నల్లరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై కమీషనర్ ఆర్‌వి కర్ణన్‌కు వినతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ కు కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. శనివారం జిహెచ్ఎంసిలో జరిగిన ఈ భేటీలో కార్పొరేటర్ డివిజన్లోని పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కమిషనర్ కు వివరించారు. పెండింగ్ పనులను సైతం త్వరగా పూర్తి చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

# రెవెన్యూ శాఖలో అధికారులు అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం

## –జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో తహసిల్దార్లుగా పనిచేసి,మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని,వారు అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ ఏ.ఓ. కె. చంద్రశేఖర్‌గౌడ్, మారెడ్‌పల్లి మండల తహసిల్దార్ టి. భీమయ్యగౌడ్‌లు పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డితోకల్సి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని,ఉద్యోగంలో చేరిన తర్వాత పదోన్నతులు,బదిలీలు,పదవి విరమణాలుకూడా సాధారణంగానే స్వీకరించాలని ,పదవి విరమణ కేవలం ఉద్యోగానికిమాత్రమేతప్ప తదుపరి శేష జీవితంలోకూడా మంచి ఆరోగ్యంతో ఉంటూ ప్రజా సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏ.ఓ.,మారెడ్‌పల్లి తహసిల్దార్‌లను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, ఇన్‌ఛార్జ్ డి.ఆర్.ఓ. శ్రీధర్,విస్.డి.సి. సూర్యప్రకాష్, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,పలువురు జిల్లా అధికారులు,వివిధ మండలాల తహసిల్దార్లు, సహ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొని, పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సత్కరించి,పదవి విరమణ శుభకాంక్షలు తెలియజేశారు.



# చెన్నాపూర్ చెరువు ఇంత అధ్వాన్నమా

## రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దశరథ గుర్రపుడెక్కను తొలగించాలని మేనేజర్‌కు వినతి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజలకు ఉపయోగ పడే చెన్నాపూర్ చెరువు ఇంత ఆధ్వానంగా ఉంటే అధికారులు ఏం చేస్తున్నారని, గణేష్ నిమజ్జనం చేసే సమయంలో కూడ గుర్రపు డెక్కను ఎందుకు తొలగిస్తలేరని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నాపుర్ చెరువులో గర్రపు డెక్కను తొలగించి, వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రమాదాలు జరగకుండా చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం కార్పోరేషన్ కార్యలయంలో మేనేజర్ నాగేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా దశరథ మాట్లాడుతూ...గత ప్రభుత్వం చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పి కట్టకు మాత్రమే మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. చెరువు వద్ద వేసిన చెత్తాచెదారాన్ని స్తానికంగా ఉన్న డంపింగ్ యార్డుకు తరలించకుండా తగలబెట్టడంతో వాతవరణం కాలుష్యంగా మారుతుందన్నారు. చెరువుల చుట్టూ చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులో గుర్రపు డెక్క చెరువు చుట్టూ అల్లుకుందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే గుర్రపు డెక్కను తొలగించి చెరువు చుట్టూరా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్ లేకపోవడంతో మేనేజర్ నాగేష్ బాబుకు వినతిపత్రం అందజేయడంతో సంబధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహ, అధ్యక్షులు జంగయ్య, ప్రజా నాట్యమండలి వ్యవస్థాపకులు , కళాకారుడు వి వెంకటాచారి, సీపీఐ నాయకులు లక్ష్మణ్, కిరణ్, బాలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వాడ వాడల గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో సాగుతున్నాయని, ఆ గణేశుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద పలువురు నియోజకవర్గం పార్టీ నాయకులు, యువకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి, విఘ్నేశ్వరుడి పూజలలో ముఖ్యతిథిగా పాల్గొనాలని వారు ఆహ్వానించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ అచటెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, అన్నదాతలు కోలన్ లక్ష్మి నరసమ్మ, కోలన్ యాదిరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# గణేష్ నిమజ్జనం సురక్షితంగా ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా చూడాలి

- అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్.వి. కర్ణన్
- నగరంలో నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో కమిషనర్ పరిశీలన
- నిమజ్జన పాయింట్ లలో భద్రతా, శుభ్రత, స్మూత్ నిమజ్జన విధానాలపై అధికారులతో కమిషనర్ క్షేత్ర సమీక్ష
- గ్రేటర్ లో నిమజ్జనానికి సర్వం సన్నద్ధం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా,ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా చూడాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు సూచించారు. శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ , అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, సంబంధిత ప్రభుత్వ శాఖలు, విభాగాల అధికారులతో కలిసి సనత్‌నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద తవ్విన కుంట, నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా బేబీ పాండ్, అమీర్‌పేట్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన పోర్టబుల్ పాండ్లను వాటి నాణ్యత ను ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రతా, శుభ్రత, స్మూత్ నిమజ్జన విధానాలను సమీక్షించారు. నిర్వహకులు, కమ్యూనిటీ నాయకులు, భద్రతా ఏజెన్సీ ల మధ్య సమన్వయం ను కమిషనర్ సమీక్షించారు. బారికేడింగ్,లైటింగ్, క్యూ లైన్ లు, కంట్రోల్ రూం ఏర్పాట్లను పరిశీలించి నిమజ్జనం సజావుగా జరిగేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత లోటుపాట్లను సమీక్షించుకుంటూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనం జరగాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశాలపై బహుముఖ వ్యూహంతో ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ప్రధాన నీటి వనరుల పై ఒత్తిడి తగ్గేలా చూడడం, ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసే ఉద్దేశ్యంతో భక్తులకు అందుబాటులో ఉండేలా నగరవ్యాప్తంగా 72 కృత్రిమ నిమజ్జన పాయింట్లు సిద్ధం చేశామన్నారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన పాయింట్ లలో 56,187 తాత్కాలిక లైట్లు, 309 మొబైల్ టాయిలెట్లు, బారికేడింగ్, త్రాగునీటి సదుపాయం, మైక్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిమల నిమజ్జనం వేగంగా, స్మూత్ గా జరిగేలా చూసేందుకు 134 స్టాటిక్ క్రేన్లు, అదనంగా 269 మొబైల్ క్రేన్లు వినియోగిస్తున్నామని చెప్పారు. 160 గణేష్ అసిస్టెన్స్ టీంలు (%+ూూ%) పనిచేస్తున్నాయి.

**స్వచ్ఛత కు ప్రాధాన్యం..** 14,486 శానిటేషన్ సిబ్బంది, 160 గణేశ్ యాక్షన్ టీమ్‌లు మూడు షిఫ్ట్ లలో నిరంతరాయంగా విధులు నిర్వర్తిస్తున్నారనీ కమిషనర్ చెప్పారు. గణేష్ మండపాల వద్ద వ్యర్థాల సేకరణకు 5 లక్షల ట్రాష్ బ్యాగులు పంపిణీ చేశారు. అదనంగా 2,000 స్వీపర్లు, 102 మినీ టిప్పర్లు, 125 జేసీబీలు, 30 స్వీపింగ్ మెషిన్లు నిమజ్జన దినాన చెత్త తొలగింపులో పాల్గొంటాయన్నారు..

ప్రత్యేక శుభ్రతా డ్రైవ్‌లో 1,400 మెట్రిక్ టన్నుల చెత్త, శిథిలాలు తొలగింపు చేశామని తెలిపారు.

839 కి.మీ. మేర రహదారులు, అంతర్గత రోడ్ల కు అర వైపుల చెట్ల కొమ్మల కత్తిరింపు చేశామన్నారు.

**ఎకో ఫ్రెండ్లీ విధానంలో వేడుకలు జీహెచ్ఎంసీ ప్రోత్సాహం...** వేడుకలను పర్యావరణహితంగా జరుపుకునేలా జీహెచ్ఎంసీ ప్రోత్సాహం అందిస్తుందనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. ఈ వేడుకల్లో 2 లక్షల వినాయక మట్టి ప్రతిమలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తో కలిసి జీహెచ్ఎంసీ భక్తులకు పంపిణీ చేసిందన్నారు. నీటి వనరులు కలుషితం కాకుండా నగర వ్యాప్తంగా మొత్తం 74 కృత్రిమ నిమజ్జన కొలనులను ఏర్పాటు చేసిందన్నారు. వీటిలో 28 పోర్టబుల్ పాండ్స్, 21 ఎక్స్కవేషన్ పాండ్ లు, 28 బేబీ పాండ్ లు ఉన్నాయన్నారు.

**ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం...** 56 వేల ఇళ్లలో యాంటీ లార్వల్ ఆపరేషన్లు పూర్తి చేశామని, వైద్యారోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వ్యర్థాలు పేరుకునే ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచినట్లు కమిషనర్ చెప్పారు.

వేడుకలు సాఫీగా,సజావుగా జరిగేలా రోజువారీ సమీక్షలు: గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో భక్తి భావం పెంపొందించేలా జరిగేందుకు

ప్రతి రోజు క్షేత్రస్థాయి పరిశీలనలు, అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామనీ తెలిపారు . రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా నిమజ్జన ఏర్పాట్లు జరుగుతున్నాయని కమిషనర్ వివరించారు. పోలీసులతో కలిసి కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి, నిమజ్జనం సజావుగా సాగేందుకు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

**10,300 కు పైగా గుంతల పూడ్చివేత...** రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఊరేగింపు జరిగే మార్గాల తో పాటు నగరంలో 10,300 కు పైగా గుంతలను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం పూడ్చివేసిందన్నారు. రోడ్డు మరమ్మతులు కూడా పూర్తి చేసిందనీ చెప్పారు.

గత సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా గణేశ్ నిమజ్జనం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.

ప్రజలు, భక్తులు సహకరించాలి : గణేష్ నిమజ్జనం ఆధ్యాత్మిక వాతావరణంలో సజావుగా, సురక్షితంగా జరిగేలా చూసేందుకు జీహెచ్ఎంసీ విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. పర్యావరణ హిత సదుపాయాలను వినియోగించుకోవాలని, అధికారులు చేస్తున్న కృషికి సహకరించాలని నగర ప్రజలు, భక్తులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు.

# గణనాధుని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని సుధానగర్ మోడల్ కాలనీ స్ట్రీట్ నెం 3 లో రాయల్ గణేష్ అసో సియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక పూజ అనంతరం వారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, తోట నాగేష్,ఎండి అమీనుద్దీన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, ఆదినారాయణ,సాధిక్, గౌలీకర్ దినేష్, గణేష్, మహేష్ గౌడ్, సాయి కిరణ్, కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, మల్లారెడ్డి, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత మోసాలకు సాధనంగా మారుతోంది

## -తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ డైరెక్టర్ జనరల్ ఐపీఎస్ శిఖా గోయెల్




అమీర్ పేట,మేజర్ న్యూస్:సాంకేతికత మోసాలకు సాధనంగా మారుతోంది అని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ డైరెక్టర్ జనరల్ ఐపీఎస్ శిఖా గోయెల్ అన్నారు. ఐఎస్ఏసీఏ హైదరాబాద్ 25వ వార్షిక సదస్సును ఆమె శనివారం ప్రారంభించారు. "ట్రస్ట్ ఏఐసీఎస్ – 2025: ఏఐ ఇంటిగ్రేట్స్ గవర్నెన్స్, సైబర్‌సెక్యూరిటీ,అండ్ ప్రైవసీ" అనే థీమ్‌తో జరిగిన ఈ సదస్సులో గవర్నెన్స్, సైబర్‌సెక్యూరిటీ, ప్రైవసీ నిపుణులు పాల్గొన్నారు.సదస్సును ప్రారంభించిన శిఖా గోయెల్ మాట్లాడుతూ ఈ రోజుల్లో అన్ని రంగాల్లో ఏఐ విస్తృతంగా వాడుకలోకి వస్తోందని చెప్పారు.ఏఐ వ్యవస్థలను రక్షించడం,దాని జవాబుదారీతనం చాలా అవసరమని పేర్కొన్నారు.దీనికోసం ఐఎస్ఏసీఏ వంటి వృత్తిపరమైన సంస్థలు చాలా ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎస్ఏసీఏ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు జి.సి.ఎస్. శర్మ,కార్యదర్శి రాజ్ పవార్,ఏసీఎఫ్ఈ అధ్యక్షుడు ఎం.శరత్ కుమార్,గూగుల్ ప్రొడక్ట్ లీడర్ మైత్రేయి గణపతి,ఐఎస్ఏసీఏ హైదరాబాద్ చాప్టర్ వ్యవస్థాపక సభ్యుడు నీరజ్ కపాసి,అరిందమ్ ముఖర్జీ,సందీప్ శుక్లా వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

### అన్నదాన భాగ్యం పూర్వజన్మ సుకృతం : ఆస్కాని మారుతి సాగర్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : అన్నదానంలో భాగస్వామ్యులయ్యే అవకాశం కలగడం పూర్వ జన్మ సుకృతమని, మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. శనివారం నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, మాధవి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని అన్నారు.

## కొప్పరపు వెంకట్రావ్‌కు ఆత్మీయ సత్కారం



లలిత కళావేదికపై త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి 78ఈవెంట్‌తో పాటు కళాబంధు కే.వెంకట్రావ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. రిటైర్డ్ డీఎం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ , గాయకుడు(శ్రీనటరాజ గాన కళావేదిక వ్యవస్థాపకులు)కొప్పరపు వెంకట్రావ్ ను వర్ధమాన సినీగాయనీ గాయకులు ఆత్మీయంగా సత్కరించారు.రమణ ,ఠాగూర్‌సురేశ్ ,పసునూరి శ్రీనివాస్ సినిమారంగానికి చెందిన పలువురు వెంకట్రావు ను సత్కరించారు.

ఆర్.మూర్తి, జవహర్, గోపాల్ ,శారద,అనురాధ, లక్ష్మీభువనరాధారాణి ,చంద్రశేఖర్ తదితరులు వెంకట్రావ్ గానప్రతిభను కొనియాడారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

### భక్తి పరవశంతో నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : భక్తి పరవశంతో నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం వినాయక చవితి ఉత్సవాల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట కేవీఆర్ కాలనీ, ప్రణీత్ ప్రణవ్ లీఫ్ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుడిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 9 అంశాలు, 4 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 9 అంశాలు, 4 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా.ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, మహాలక్ష్మి రామన్ గౌడ్, సి.ఎన్.రెడ్డి, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు.జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణుగోపాల్, సుభద్ర, పంకజ, గీతా రాధిక, మంగతాయారు, జోనల్ కమిషనర్ లు హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ సిసిపి గంగాధర్, సి ఈ లు భాస్కరరెడ్డి, సహదేవ్ రత్నాకర్, లేక్స్ ఈఈ నారాయణ, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లిస్టాండింగ్ కమిటీ ఎజెండా అంశాలు:1. ఎల్ బి నగర్ జోన్ హయాత్ నగర్ సర్కిల్ వార్డు నంబర్ 11 లో గల కుమ్మరి కుంట చెరువు నుండి రాఘవేంద్ర కాలనీ బస్ డిపో వరకు 600 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి టెండర్ పిలుచుటకు పరిపాలన అనుమతి కి కమిటీ ఆమోదం.2. సి ఆర్ ఎం పి రెండో దశలో 1142. 54 కిలోమీటర్లు రూ. 2828 కోట్లు వ్యయంతో ( 2025 నుంచి 2030) వరకు 5 ఏళ్ల వరకు పాత టర్మ్స్ అండ్ కండిషన్ 5 ఏళ్ల పాటు జోన్ వారిగా ప్యాకేజీ తో చేపట్టేందుకు పెండింగ్ అప్రూవల్ తో ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు రివైజ్డ్ అంచనా వ్యయం మంజూరు కు అనుమతి కోరుతూ కమిటీ ఆమోదం.3. (%ూ%) కూకట్ పల్లి సర్కిల్ వార్డు నెంబర్ 120 లోగల బాలానగర్ ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ ఏరిన నిర్వహణ కు ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ పిలుచుటకు కమిటీ ఆమోదం.(%దీ%) ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ బేస్ ధర ప్రకారం ఏడాదికి రూ.1,35,550 రెంటల్ చార్జెస్ చెల్లించుటకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం. 4. చార్మినార్ జోన్, చార్మినార్ పాత బస్టాండ్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్ నిర్మాణానికి డిజైన్, బిల్డ్, ఫైనాన్స్ ఆపరేషన్ అండ్ ట్రాన్స్ఫర్ బేసిస్ ప్రకారంగా 15 సంవత్సరాలు, ఆ తర్వాత మరో 5 ఏళ్ల పాటు పెర్ఫార్మెన్స్ కండిషన్ ప్రకారంగా పెంచేందుకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం.5. ఈ ఈ ఎస్ ఎల్ కాంట్రాక్ట్ ముగిసినందున, ఎక్స్టెన్షన్ అప్ ఇంట్రెస్ట్ సమగ్ర ఆపరేషన్, నిర్వహణ కాంట్రాక్ట్ తో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎల్ ఈ డి వీధి లైట్స్, సీసీఎంఎస్ ఎ స్వాబ్ క్స్ లు, ఎల్ ఈ డి లైట్లు, సి సి ఎం ఎస్ ప్యానెల్ పోల్ కేబుల్, పోల్ బాక్స్/ విండోలు యాక్సెసరీస్ పాత స్తంభాలు ఆపరేషన్ నిర్వహణతో పాటుగా అదనపు కొత్త ఎల్ ఈ డి పిక్చర్స్ మరియు సి సి ఎం ఎస్ ఏర్పాటు రూ.897 కోట్ల రూపాయలు (18 శాతం జి ఎస్ టి) తో అంచనా తో సిఫార్సు చేయగా పరిపాలన అనుమతి తో పాటు గా టెండర్ పిలుచుటకు సిఫార్సు కి కమిటీ ఆమోదం.6. ఖైరతాబాద్ జోన్ లో వివిధ ప్రాంతాలలో స్మార్ట్ పార్కింగ్ మౌలిక వసతులు, డిజిటల్ సపోర్ట్ కోసం ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ పిలువగా అర్హత కలిగిన రెండు బిల్డర్స్ జ్రూతి సొల్యూషన్స్, జూకె టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ( ఆర్ పి ఎగ్) ప్రతిపాదనలు క్వాలిఫై ఆయన బిల్డర్స్ ( గత కమిటీ ఎజెండా 6 వరుస సంఖ్య 27,) అనుమతి కోరగా కమిటీ ఆమోదం.7. (%ూ%) గోషామహల్ సర్కిల్ లో గల బేగం బజార్ ఫిష్ మార్కెట్ డిప్యూటీ కమిషనర్ టెండర్ కమ్ ఓపెన్ యాక్షన్ కౌన్సిల్ చేయగా 16 స్టాల్ లు తో పాటుగా 15 స్టాల్స్ కు సాధారణ రెట్ల కు పలికారు.ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి తెలంగాణ మత్స్యకారుల సహకార సంఘం సమాఖ్య యొక్క అభ్యర్థనను పరిగణలోనికి తీసుకోవాలి. ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఫ్లోర్ వారిగా అద్దె/ లీజు ప్రకారం కిరాయి చెక్కించాలి. ఇంతకు ముందు ఉన్న ఎండు చేపల వ్యాపారులకు 16 దుకాణాలు కు గాను 15 స్టాల్స్ ఆర్డినరీ రేట్స్ కేటాయించడానికి, తెలంగాణ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ లేఖను పరిగణలోకి తీసుకొని మిగిలిన స్టార్స్ ప్రభుత్వ ఉత్తర్వు 25 తేదీ 31.01.2018 లీజు ప్రాపర్టీ రెన్యువల్ ను ప్రభుత్వ ఉత్తర్వు 5.2.2911 ననుసరించి ఫ్లోర్ వారిగా లీస్/ అద్దె చార్జెస్ ప్రభుత్వ ఉత్తర్వు 25, తేదీ 3.1.2018 ప్రకారం ఇచ్చుటకు.(%జ%) పిటిషనర్ %ఛజూ%3291/4099/2025 ప్రకారంగా 9 ఎండు చేపల విక్రయదారులకు కేటాయించిన పాత స్టాల్ యజమానులు అద్దె చెల్లించిన రషీదులు ప్రూఫ్ కొరకు సమర్పించాలి. 8. జిహెచ్ఎంసి హెల్త్ సెక్షన్ హెడ్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న %జు% వెంకటేష్ తో పాటు ఇతరులకి పదోన్నతి కల్పించుటకు కమిటీ ఆమోదం.9. జులై మాసానికి సంబంధించిన ఆదాయ వ్యయాల సమాచారాన్ని వివరించుట కమిటీ ఆమోదం.

లిటేబుల్ ఐటమ్స్

1. హయత్‌నగర్ సర్కిల్–3లోని నాగోల్ చెరువు నుండి వేంకటరామణ కాలనీ వరకు మూసీ నది లోకి వెళ్లే ఎస్ డబ్ల్యూ డి ఆర్ సి సి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.500.00 లక్షల వ్యయంతో పరిపాలనా అనుమతి %–% కార్పొరేషన్‌కి సిఫార్సు %–% ఆమోదం కోరడమైనది.2. బంజారా హిల్స్ లో రోడ్ నం.5 నుండి స్ట్రీట్ నం.1 వరకు (జేవీఆర్ బంజారా అవెన్యూ) హైదర మంజిల్ నుండి కలివా హౌస్ వరకు 18 మీటర్ల వెడల్పుతో రోడ్డు అభివృద్ధి ప్రణాళిక. దీనికై ప్రభావితమయ్యే 30 ఆస్తుల స్వాధీనానికి అనుమతి %–% కార్పొరేషన్‌కి సిఫార్సు %–% ఆమోదం కోరడమైనది. 3. సి ఈ (%ఖునివం%) సమర్పించిన ప్రతిపాదన: %ఖ%) 31.10.2025 వరకు మిగతా పనులు, తుది బిల్లులు పూర్తి చేయుటకు ఏపీ డి ఎస్ ఎస్ 60(%జ%) కింద %వీ/ం% బి పి ఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ కి అనుమతి.%ఎ%) మిగతా పనుల కోసం %=ం%.2,04,31,740 (రూ.2,04,48,016 %–% రూ.16,276) విలువతో పాత రేట్లపైనే (%–%16.89% తగ్గింపు) ఒప్పందం కుదుర్చుటకు అనుమతి.%ష%) ప్రైమ్ ఏజెన్సీ అయిన %వీ/ం% శ్రీ ఒర్సు మారుతి %–% పనులు పూర్తయ్యే వరకు, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ వరకు, చెల్లింపులు పూర్తి అయ్యే వరకు హోల్డ్‌లో ఉంచబడును.4. శేరిలింగంపల్లి జోన్ లో అంబేడ్కర్ కాలనీ నుండి సిషుమందిర్ ప్రాంతం (తిమ్మక్క చెరువు) వరకు వర్షపు నీటి కాలువ నిర్మాణానికి రూ.560.00 లక్షల వ్యయంతో, ఎస్ఎన్ డి పి నుండి ఖర్చు చేయుటకు పరిపాలనా అనుమతి %–% కార్పొరేషన్‌కి సిఫార్సు ఆమోదం కోరడమైనది.

# మాలలను ఈడబ్ల్యూఎస్‌లో చేర్చాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రోస్టర్ విధానంతో రిజర్వేషన్లను కోల్పోతున్న మాలలకు 10 శాతం రిజర్వేషన్లు కానీ ఈడబ్ల్యూఎస్ లో గాని చేర్చి న్యాయం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదర్గూడా ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో గ్రేటర్ అధ్యక్షుడు ఎల్ గిరిజ శంకర్, కార్యదర్శి సురేష్ బాబు, కంటోన్మెంట్ ఇంచార్జ్ ఎస్ ఆర్ సురేష్ లతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మందకృష్ణ, బిజెపి మాటలు విని దళితులను వర్గీకరించిందని అన్నారు. ఈ అసంబంధం వర్గీకరణ ద్వారా గ్రూప్ బి లో చేర్చిన మాలలకు ఐదు శాతం రిజర్వేషన్లతో అన్యాయం జరుగుతుందన్నారు. దీని నివారించేందుకు మాలలకు 10 శాతం రిజర్వేషన్లు కానీ అగ్రకులాలకు చెందిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు గానీ వర్తించేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉన్న మాల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే తమకు ఈ దుస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే నాయకులను ఈ విషయంలో నిలదీయాలని పిలుపునిచ్చారు. మాల యువత ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయాలని కోరారు. అన్యాయంపై మాలల్లో చైతన్యం కలిగించేందుకు త్వరలో సదస్సు లేదా యాత్ర చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న అనన్య పోల్సాని కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన



ప్రముఖ నాట్య గురువు వోలేటి రంగమణి శిష్యురాలు, ప్రముఖ బిజెపి సీనియర్ నేత ప్రతిభ, మురళీధర్ కుమార్తె అనన్య పోల్సాని కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ రాజారాధా రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగు సాహిత్య వ్యక్తిత్వ నిపుణులు పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కేఐ వరప్రసాద్ రెడ్డి, ప్రఖ్యాత భక్తి గాయనీ పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభా రాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనన్య యూకేలోని లివర్‌పూల్ విశ్వవిద్యాలయంలో ఎల్.ఎల్.బి (ఆనర్స్) విద్యను అభ్యసిస్తూ .. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలపై మక్కువతో చిన్నతనం నుంచే కూచిపూడి నృత్యం పై ఆసక్తి పెంచుకొని గురువు వోలేటి రంగమణి వద్ద 10 సంవత్సరాలకు పైగా కూచిపూడి నృత్యాన్ని అభ్యసిస్తుందని తెలిపారు. ప్రత్యేకమైన ఆలయ ఆచార నృత్యాలలో వివిధ అంశాలలో కూడా శిక్షణ పొందిందన్నారు . అనన్య 2019 ప్రవాసీ భారతీయ దివస్‌తో సహా అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శనలు ప్రదర్శించి గౌరవాన్ని పొందిందన్నారు . జాతీయ స్థాయిలో తన పాఠశాలకు ప్రాతినిధ్యం వహించి అనేక బహుమతులను గెలుపొందిందన్నారు. అనన్య కూచిపూడిలో తన సర్టిఫికేట్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసి కళ పట్ల తన నిబద్ధతను తెలియజేశారని పేర్కొన్నారు. ఆమెకు న్యూఢిల్లీలోని డ్యాన్స్ ఇండియా మ్యాగజైన్ ద్వారా "యంగ్ అచీవర్" బిరుదు లభించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. సభకు ముందు అనన్య ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టై ఐశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, సత్ గ్యాన్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం, ఉప్పల భాస్కర్, ఏనుగుల కృష్ణ, ముస్తఫా, నక్క నాగరాజ్, నక్క ఫణీంద్ర, సునీల్, గౌరీష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# వరుణ్ డెవలపర్స్ గణనాథునికి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు

## కార్పోరేటర్‌ను సత్కరించిన వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు



వనస్థలిపురం,మేజర్ న్యూస్:వరుణ్ డెవలపర్స్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంద ర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. కె. రమేష్ నాయుడు కార్పోరేటర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ డెవలపర్స్ మార్కెటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, సిబ్బంది, బిజెపి నాయకులు రవిశంకర్ పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టదా



యూరియా కోసం సచివాలయం ముట్టడిలి దుండిగల్ మేజర్ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుంచి రైతులను అరిగోస పెడుతున్నదని, యూరియా కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్‌ది అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు యూరియా కోసం సచివాలయాన్ని ముట్టడించి నిరసన తెలియజేశారు. నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే?

# దశాబ్దం పాలనలో గుర్తుకు రాలేదా

## బీఆర్ఎస్ నేతలకు డాక్టర్ కోట నీలిమ ప్రశ్న



అమీర్ పేట,మేజర్ న్యూస్:కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో ప్రజెంటేషన్ ఇవ్వాలని కోరుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ గట్టి కౌంటర్ ఇచ్చారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి అనుమతి కోరినా,అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరాకరించిందని ఆమె గుర్తు చేశారు.ఇప్పుడు వాళ్లే అనుమతి అడగటం 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉందని నీలిమ ఎద్దేవా చేశారు.ఈ విషయమైన శనివారం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర నివేదిక 2024 మార్చిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల బ్యారేజీలను15 నెలల పాటు క్షుణ్ణంగా పరిశీలించిందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా 115 మందిని విచారించి, విజిలెన్స్,నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలను విశ్లేషించిందని చెప్పారు.ఈ నివేదిక త్వరలో అసెంబ్లీ ముందుకు రానుందని, దీని ద్వారా గత ప్రభుత్వ వైఖరి, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలు బయటపడతాయని ఆమె అన్నారు.నివేదికను అడ్డుకోవాలని హైకోర్టుకు బ్యారేజీల నిర్మాణ లొకేషన్ల ఎంపిక నుంచి వాటికి జరిగిన డ్యామేజీల వరకు అన్ని ఆధారాలతో ఈ నివేదికలో ఉంటాయని కోట నీలిమ పేర్కొన్నారు.అయితే, ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టకుండా అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం సిగ్గుచేటని విమర్శించారు.దశాబ్దం పాటు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని నిజాలు,ఇప్పుడు ప్రజెంటేషన్ పేరుతో చెప్పాలనుకోవడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ఆ పార్టీ నేతలు తమ తీరును మార్చుకోవాలన్నారు.

## వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ గణనాధుని వద్ద అన్నదానం

### విశేషంగా పాల్గొన్న భక్తులు, కాలనీ వాసులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్ నెంబర్ 12 పార్క్‌లో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో లక్ష్మీ రాఘవేంద్ర, పోగుల రాంబాబు కుటుంబం ప్రోత్సాహంతో శనివారం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లాడుతూ అసోసియేషన్ తరపున జరుపుతున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా శనివారం జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో దాదాపు 8 వందల మంది కాలనీ వాసులు, భక్తులు, పారిశుద్య కార్మికులు, జలమండలి సిబ్బంది పాల్గొని ఆ గణనాధుని ఆశీస్సులు పొంది అన్న ప్రసాదాలు స్వీకరించారన్నారు వారందరూ గణనాధుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈసందర్బంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు రాజేందర్‌రెడ్డి, నాగరాజు, ప్రసాద్, ప్రభాకర్‌రావు, నాగేశ్వర్‌రావు, మాధవరావు, ఈ. రాంరెడ్డి, కాలనీ మహిళలు పాల్గొన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికి అన్న ప్రసాదం వడ్డించిన అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు పోగుల రాంబాబు వారి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.



## కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆటో డ్రైవర్స్ ఫెడరేషన్ కార్యవర్గం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఆటో డ్రైవర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్మికులకు అండగా ఉంటానని, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అరవింద్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పారంద లక్ష్మన్, ఉపాధ్యక్షులు నక్క శ్రీధర్‌గౌడ్, జనరల్ సెక్రటరీ శశి, జాయంట్ సెక్రటరీ రతన్ సింగ్, ట్రెజరర్ నిరంజన్, సెక్రటరీ ఏడుకొండలు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్స్ 2025లో తెలంగాణ పురుషుల జట్టు అజేయంగా నాకౌట్ దశలోకి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ జిమా?నా గ్రౌండ్స్‌లో జరుగుతున్న అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2025లో తెలంగాణ పురుషుల జట్టు అగ్రస్థానంలో నిలుస్తూ లీగ్ దశలో అజేయంగా నాకౌట్ దశలోకి ప్రవేశించింది. మహారాష్ట్రపై 20%-%12, ఉత్తరప్రదేశ్‌పై 14%-%6తో విజయం సాధించిన తెలంగాణ జట్టు బీహార్, హర్యానా జట్లపై వాక్‌ఓవర్‌లతో ముందుకు దూసుకుపోయి టైటిల్ ఫేవరెట్లుగా నిలిచింది.

ఇతర జట్లలో ఆంధ్రప్రదేశ్ జట్టు జార?ండ్ (18-8), ఢిల్లీ (6%-%0)పై విజయం సాధించి శ్రద్ధాకర్షించగా, కేరళ జట్టు జార?ండ్‌పై 28%-%6తో ఘనవిజయం సాధించింది. కర్ణాటక%-%కేరళ మ్యాచ్ 6-6తో డ్రాగా ముగిసింది. ఉత్తరప్రదేశ్ జట్టు మహారాష్ట్రను 30%-%0 తేడాతో ఓడించి బలాన్ని చాటింది. మహిళల విభాగంలో తెలంగాణ జట్టు మిశ్రమ ఫలితాలు సాధించింది. ఉత్తరప్రదేశ్ చేత 0%-%24తో ఓటమి చవిచూసినా, ఆంధ్రప్రదేశ్‌తో 6%-%6 డ్రాగా నిలిచింది. కర్ణాటక మహిళల జట్టు ఢిల్లీపై 68%-%0, బీహార్‌పై 42%-%0తో విజయాలు సాధించి అద్భుత ప్రదర్శన చేసింది. ఉత్తరప్రదేశ్ మహిళల జట్టు కూడా ఆంధ్రప్రదేశ్‌ను 42-0 తేడాతో ఓడించింది.

దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ పురుషులు, మహిళల జట్లు పాల్గొంటున్న ఈ జాతీయ పోటీల్లో రేపటి నుండి నాకౌట్ దశ ప్రారంభం కానుంది. ఫలితాలు

పురుషుల విభాగం

తెలంగాణ 20-12 మహారాష్ట్ర, ఢిల్లీ 0-20 కర్ణాటక , జార?ండ్ 8-18 ఆంధ్రప్రదేశ్ , హర్యానా 0-38 మహారాష్ట్ర , తెలంగాణ వాక్‌ఓవర్ - బీహార్ ఆంధ్రప్రదేశ్ 6%-%0 ఢిల్లీ, కేరళ 28-6 జార?ండ్, మహారాష్ట్ర 0-30 ఉత్తరప్రదేశ్, తెలంగాణ వాక్‌ఓవర్ - హర్యానా కేరళ 6%-%6 కర్ణాటక, ఢిల్లీ 14-6 జార?ండ్, తెలంగాణ 14-6 ఉత్తరప్రదేశ్, హర్యానా 6%-%6 బీహార్, మహిళల విభాగం.. మహారాష్ట్ర 6-29 కేరళ, కర్ణాటక 68-0 ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ 24%-%0 తెలంగాణ, మహారాష్ట్ర 14-0 హర్యానా, ఢిల్లీ 12-0 బీహార్, తెలంగాణ 6%-%6 ఆంధ్ర, కేరళ 18%-%0 హర్యానా , ఉత్తరప్రదేశ్ 42%-%0 ఆంధ్ర, కర్ణాటక 42-0 బీహార్

## గణనాధుల సేవలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ రెడ్ వాటర్ ట్యాంక్, ఎన్జీఓస్‌కాలనీ బస్టాప్, టీచర్స్ కాలనీ ఫేజ్ -2, విజయపురి కాలనీ ఫేస్ -1, సాహెబ్‌నగర్ బతుకమ్మకుంట, ఎస్‌కెడినగర్‌లో నెలకొల్పిన మహా గణనాధులను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా నిర్వాహకులు కార్పోరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, మహేందర్‌రెడ్డి, సురేష్‌కుమార్, అభిమన్యు యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బీరం శ్రీధర్, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఉత్సవ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## గణనాధుని కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

- వరుణ్ డెవలపర్స్ గణనాధుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి
- కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించిన డా. కె. రమేష్ నాయుడు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని వరుణ్ డెవలపర్స్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుని నిర్వాహకుల ఆహ్వానం మేరకు కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. కె. రమేష్ నాయుడు కార్పోరేటర్ ను శాలువాతో సత్కరించారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు ఈ సందర్బంగా కార్పోరేటర్ తెలిపారు. కార్యక్రమంలో వరుణ్ డెవలపర్స్ మార్కెటింగ్ డైరెక్టర్లు సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, సిబ్బంది, నాయకులు సాయికిరణ్ పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం

### ప్రధాని మోడీ మాతృ మూర్తిపై వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి, సికింద్రాబాద్ బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కు తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని సికింద్రాబాద్ బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వ్యాఖ్యలకు నిరసనగా సికింద్రాబాద్ బీజేపీ ఇంచార్జ్ మేకల సారంగపాణి ఆధ్వర్యంలో నేతలు శనివారం తార్నాకలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పెద్ద ఎత్తున పాల్గొన్న బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓయూ పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత్‌ను అగ్రభాగంలో నిరంతరం కృషిచేస్తున్న మహానాయకుడు నరేంద్రమోడీ అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీని కూడా పూర్తి చేయలేని ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనకట్ల హరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న జిల్లా కార్యదర్శి ప్రకాష్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, గణేష్ ముదిరాజ్, ఆకారం రమేష్, నీలం శ్రీనివాస్, ప్రభు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# నేబూలా ఆవాస్ అపార్ట్మెంట్స్ వద్ద బాధితుల నిరసన




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కంపెనీ ఆగడాలను తట్టుకోలేక శనివారం బాధితులు నేబూలా ఆవాస్ అపార్ట్మెంట్స్ వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుల విజ్ఞప్తిపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అంశాన్ని స్థానిక ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అక్కడికి విచ్చేసి నిరసనలో పాల్గొని నిర్మాణ సంస్థ చేస్తున్న మోసపూరిత చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేదంటే బాధితులకు న్యాయం జరిగేంత వరకు తాము అండగా ఉంటూ పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మియాపూర్ బొల్లారం రోడ్డులో స్పెస్విక నిర్మాణ సంస్థ వారు చేపట్టిన నేబూలా ఆవాస్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్స్ లో 2016 సంవత్సరంలోనే సుమారు 400 కుటుంబాలు ఫ్లాట్లు బుక్ చేసుకుని పూర్తి చెల్లింపులు చేశామన్నారు. అయితే నేటికీ వారికి పొజిషన్ ఇవ్వకపోగా, ప్రశ్నించిన బాధితులపై పెనాల్టీల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ నిరసన ఫలితంగా నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరిస్తామని, కొద్ది రోజులు గడువు కావాలని కోరారు. దీనితో బాధితులకు కొంత ఊరట లభించింది. తమ సమస్యలు తెలుసుకొని నిరసనలో పాల్గొన్నందుకు బాధిత కుటుంబాలు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా (అర్బన్) కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి, స్థానిక బిజెపి నాయకులు నేబులా బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి వివిధ మండపాలలో ఏర్పాటు చేసిన గణపయ్యను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ ఆర్టీసీ సూపర్వైజర్స్ కాలనీ, ఆగమయ్య నగర్ కాలనీ, మధురా నగర్ కాలనీ, చైతన్యపురి అన్నపూర్ణ కాంప్లెక్స్, వివిధ ప్రాంతాల్లోని మండపాలలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించి మధురానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సామూహిక హారతి కార్యక్రమంలో ఆయన మండపాల నిర్వాహకులు, ఉత్సవ సమితి సభ్యులు, బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: గణపతి నవరాత్రులను పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గం పలు ప్రాంతాల్లో వివిధ మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు వినాయక విగ్రహ మండపాలను ఆదం సంతోష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా సంతోష్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వివిధ మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి మండపంలో ఉత్సవ కమిటీల సభ్యులు గణనాథుడిని ప్రతిష్టించారని, ఈ గణనాథుని ఆశీస్సులు మన అందరిపై ఉండాలని, సికింద్రాబాద్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆదం సంతోష్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, అనిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శీలం గోపి పుట్టిన రోజు వేడుకలు




హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఆదిత్య ఎంటర్ ప్రైసెస్ అధినేత శీలం గోపి జన్మదిన వేడుకలను ఆత్మీయులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎల్బీనగర్ శివగంగ కాలనీలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా పలువురు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చంపాపేటలోని కరుణశ్రీ సేవా సమితి, ఓల్డ్ సిటీలోని అన్నదాత ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య ఎంటర్ ప్రైసెస్ కేంద్ర కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, కేవీ సంజీవ్ కుమార్, పవన్, ఎం.ప్రవీణ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ప్రతాప్, గణేశ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు మండపాల్లోని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు వినాయకుని అన్నదాన, నిమజ్జన కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లోని విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎన్ఎంసి మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, ఎన్ఎంసి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పలు కమిటీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ గణేష్‌ను దర్శించుకున్న కార్పొరేటర్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని చందు ఆధ్వర్యంలో శనివారం ఖైరతాబాద్ బడా గణేష్‌ను బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు చింటూ, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## సెట్విన్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సత్కారం



చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోస్టులలో పని చేసి పదవీ విరమణ చేస్తున్న వారిని సత్కరించే కార్యక్రమం శనివారం జరిగింది. పురానీ హవేలీలోని సెట్విన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు హాజరై సంస్థ లో పనిచేసి పదవి విరమణ చేస్తున్న అటెండర్ లక్ష్మీనారాయణను సత్కరించారు. ఈ సందర్భంగా ఎండి కె.వేణుగోపాలరావు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు సంస్థకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్నాథన్, ట్రైనింగ్ ఇంచార్జి నవీన్ కుమార్, ఆసిఫ్ ఆలీ, చంద్రయ్య సంస్థలో పనిచేస్తున్న కోఆర్డినేటర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్స్ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వరదనీటి డ్రైన్స్ పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. శనివారం చైతన్యపురి డివిజన్ పరిధిలోని దిల్ సుఖ్ నగర్ కమ్యూనిటి హాల్ వద్ద రోడ్డు మీద డ్రైన్స్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో చిన్నపాటి వర్షానికి మీద నుంచి వచ్చే(బస్ డిపో దగ్గర నుంచి,రాజధాని థియేటర్,చుట్టుపక్కల నుండి)వర్షపునీరు ఇక్కడ ఉన్న డ్రైన్స్ లైన్స్ చిన్నగా ఉండడం వల్ల వర్షపునీరు ఇక్కడ నిల్చుండడం జరుగుతుంది. ఈ రోడ్డు పై జరిగే రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునారు. నేపథ్యంలో ఇక్కడ ఉన్న డ్రైన్స్ ను పెద్దగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు తొందరగా పూర్తి కావడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో ఇక్కడ వర్షపునీరు ఆగకుండా జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్,జనరల్ సెక్రటరీ రోజా పద్మిని,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 301 వినాయక మండపాలపై ప్రత్యేక పర్యవేక్షణ–ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 301 వినాయక మండపాలను నిర్వాహకులు ప్రతిష్టించారని,ఈ మండపాలవద్ద ప్రత్యేకంగా జియో ట్యాగింగ్‌ద్వారా నిత్యం తమ పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారని,ప్రతి రోజు మండపాలను సందర్శించి, నిర్వాహకులకు తీసుకోవల్సిన జాగ్రత్తలు,ఫైర్ సేఫ్ట్ గురించి అప్రమత్తం చేసున్నట్లు గోషామహల్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"కు పోలీస్ స్టేషన్ పరిధిలో చేపడుతున్న చర్యల గురించి వెల్లడించారు. గత కొన్ని రోజుల క్రితమే బల్దియా అధికారులతోకల్సి గుంతల రోడ్లను పూడ్చివేయడం,విద్యుత్ అధికారులతో,విద్యుత్ వైర్లకు అడ్డంగానున్న చెట్లను కొట్టివేయడంవంటి ముందస్తు చర్యలుకూడ పూర్తిగా చేపట్టినట్లు ఆయన చెప్పారు. మొదటి విడత లో 50 మంది పోలీసులతో వినాయక మండపాలవద్ద తగిన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు,రెండో విడతనుంచి పోలీసు బలగాల సంఖ్య మరింత భారీగా పెంచి,అన్ని మండపాలవద్ద తమ పోలీసులతోపాటు అదనపు పోలీసు సిబ్బందిచేత పూర్తి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు అర్ధరాత్రి ఒంటిగంటవరకు తమ పోలీసులు అన్ని వినాయక మండపాలను సందర్శించి, మండపంలోనే నిర్వాహకులు తప్పని సరిగ్గా పడుకునేవిధంగా వారికి తగిన సూచనలు చేస్తున్నామన్నారు. ఈసారి డి.జె.లమీద నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌గారు సీరియస్‌గా తీసుకోవడంతో, అంతకుముందే తాము ప్రత్యేకంగా డి.జె. యాజమాన్యాలతో,మండపాల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో వారిని ఏట్టి పరిస్థితుల్లోను డి.జె.లద్వారా అధిక శబ్దాన్ని సృష్టిస్తే,వాటిని సీజ్‌చేసి,వారిమీద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. మండపాల నిర్వాహకులు తప్పని సరిగ్గా విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించి, వినాయక నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జనం ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా ఇరు మతాలకు చెందిన ప్రజలుకూడ పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో ర్యాపిడ్ యాక్షన్ పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏసిపి బి. కిషన్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ముందు జాగ్రత్త చర్యగా ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని సమస్యాత్మక ప్రాంతాల్లో శనివారం ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. బి. కిషన్‌కుమార్ డివిజన్‌లోని పోలీస్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లతోపాటు ప్రత్యేకగా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌ను ఆసిఫ్‌నగర్,మెహిదీపట్నం ఇన్‌స్పెక్టర్లులతోకల్సి మెహిదీపట్నం చౌరస్తానుంచి ఆసిఫ్‌నగర్ కె.జిఎన్ చౌరస్తా,మల్లేపల్లి జంక్షన్ ఆల్ సబా చౌరస్తా,మార్జాన్ హోటల్ ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## గణేష్ నిమజ్జంన బందోబస్తుపై నార్త్ జోన్ పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ డి.సి.పి. కార్యాలయంలో శనివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన గణేష్ నిమజ్జనం బందోబస్తుపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు,నిమజ్జనం సాఫీగా సాగేందుకు తీసుకోవల్సిన అన్ని భద్రతా చర్యలపై అధికారులందరికి దిశా,నిర్దేశం చేశారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విగ్రహాల దొంగతనంవంటి నేరాలను నివారించడానికి స్థానిక పోలీసులు, వాలంటీర్లు నిరంతరం నిఘా ఉంచాలని,వివాదస్పద సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్ని వర్గాల ప్రజలను నివాసం ఉండే ప్రాంతాల్లోని విగ్రహాల నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సమస్యలు సృష్టించే వ్యక్తులు,రౌడీసీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సైబరాబాద్,రాచకొండ కమీషనరేట్లవంటి పొరుగు ప్రాంతాలనుంచివచ్చే విగ్రహాల వాహనాలకుకూడ సరైన పోలీసు ఏస్కార్ట్ ఉండేలా చూడాలన్నారు. రాత్రి పూట విగ్రహాలవద్ద నిర్వాహకులు లేదా, వాలంటీర్లు తప్పనిసరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. గతంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో జరిగిన లోటుపాట్ల గురించి,శాంతిభద్రతల విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపైకూడా సమావేశంలో చర్చించారు. గణేష్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికపై చర్చించి,అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. సమావేశం అనంతరం నార్త్ జోన్‌లోని ముఖ్యమైన వినాయక మండపాలవ్ద ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి,మండపాల నిర్వాహకులతో,వాలంటీర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సమీక్షా సమావేశంలో డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు,ట్రాఫిక్ డి.సి.పి. బి.కె. రాహుల్ హెడ్గే,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర, అడిషనల్ డి.సి.పి.లు,నార్త్ జోన్ ఏ.సి.పి.లు, అన్ని పోలీస్ స్టేషన్ల పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబిడ్స్ బొగ్గులకుంటలోని మనోరంజితం మెమోరియల్ హైస్కూల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జనం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం అబిడ్స్ బొగ్గులకుంటలోని మనోరంజితం మెమోరియల్ హైస్కూల్ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రతిష్టించిన వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం,టీచర్లు, విద్యార్థిని,విద్యార్థులు పూర్తిగా భారతీయ సంస్కృతి,సాంప్రదాయంలో భజన కీర్తనలు,బ్యాండుతో నిమజ్జనానికి తరలివెళ్ళారు.

## నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో 33 మంది పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో 33 మంది పోలీసు అధికారులు పదవి విరమణ పొందారు. ఈ మేరకు శనివారం నగర పోలీస్ కమీషనరేట్‌లో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన పదవి విరమణ కార్యక్రమం జరిగింది. పదవి విరమణ పొందిన వారిలో ఒక అడిషనల్ కమాండెంట్ ఎం. వెంకట్‌రావు, సి.పి.ఆఫీస్ చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ శ్రీనివాస్, 12 మంది ఎస్.ఐ.లు,14 మంది ఎ.ఎస్.ఐ.లు, 3 హెచ్.సి.లు,2 ఎల్.జి.ఇ.లు ఉన్నారు. వీరందరిని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం సి.పి. సి.వి. ఆనంద్ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అందరికి శుభకాంక్షలు తెలిపిరు. మీరందరు సుమారు 43 సంవత్సరాలపాటు పోలీసు శాఖకు సేవలందించినందుకు ఒక పోలీస్ కమీషనర్‌గా మీకు కృతజ్ఞతలు తెలియజేయడం తన భాధ్యత గా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. పరిమళ హానా నూతన్,హైదరాబాద్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శంకర్‌రెడ్డి,ఇతర సంఘం సభ్యులు,పదవి విరమణ చేసిన వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు,1వ తేదిన నిర్వహించే భారీ నిరసన కార్యక్రమాన్ని ఉద్యోగులందరు దిగ్విజయం చేయాలి–హైదరాబాద్ జిల్లా కమిటీ పిలుపు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ ఉద్యోగ,గెజిటెడ్ ఆఫీసర్ల,ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల సంయుక్త కార్యచరణ కమిటీ (జాక్ ) హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబరు,1వ తేదిన భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాక్ హైదరాబాద్ జిల్లా కమిటీ చైర్మన్ ఎస్. విక్రమ్‌కుమార్,కన్వీనర్ ఎం.బి. కృష్ణా యాదవ్,కో–కన్వీనర్లు ఎం.ఏ.ఖాదర్,కుర్రాడి శ్రీనివాస్‌లు జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మికులు,పెన్షనర్లు,తమ సమస్యల పరిష్కారంకోసం సెప్టెంబరు,1వ తేది సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఈ మహా ధర్నాలో పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్నందున,ధర్నాలో నల్ల దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ప్రభుత్వం ఇచ్చియన హామీలు నేరవేర్చకపోవడం,ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తమ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు,సెప్టెంబరు,1వ తేదిన "పెన్షన్ విద్రోహ దినం"గా పాటిస్తున్నట్లు, ఈ ధర్నా ద్వారా మొత్తం 63 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేసేయడమే ఈ మహా ధర్నా ఉద్దేశ్యంఅని వారు చెప్పారు.

## సౌత్ జోన్‌లో వినాయక మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ శుక్రవారం రాత్రి సౌత్ జోన్ పరిధిలోని వినాయక మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గణేష్ మండపాలవద్దనున్న నిర్వాహకులతో,వాలంటీర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయా మండపాలవద్ద భద్రతను పరిశీలించి,తగిన సూచనలు చేశారు. వర్షాలు పడుతున్నందున మండపాల నిర్వాహకులు అందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,లేనిచో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా భక్తులు,ప్రజలు అందరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా, ట్రాఫిక్ డి.సి.పి. వేంకటేశ్వర్లుతోపాటు సౌత్ జోన్ ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ పోలీస్ స్టేషప్ పరిధిలో వినాయక మండపాలను సందర్శించిన సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ప్రత్యేకంగా గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. ఎస్. సుదర్శన్,ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాసులులతోకల్సి వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక మండపాల్లో వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. జి. చంద్రమోహన్ జోన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి,మండపాల నిర్వాహకులకు తగిన సూచనలు,సలహాలను సూచించారు. మండపాల నిర్వాహకులు తప్పని సరిగ్గా,విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించి,శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు,నిమజ్జనం ముగిసేవిధంగా సహకరించాలని ఆయన కోరారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని జడ్పీహెచ్చి స్కూల్ ను స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలతో ఉపాధ్యాయులతో, ఎంఈఓ రామకృష్ణతో మాట్లాడి మౌలిక వసతుల గురించి చర్చించడం జరిగింది. పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఉండటం వల్ల తరగతి గదులు సరిపోవడం లేవని, ఆడపిల్లల టాయిలెట్స్ తగినంతగా లేవుని ఎంపి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, బీజేపీ సీనియర్ నాయకులు శేఖర్ యాదవ్, సుబ్బారావు, రచ్చ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు...... **మేజర్ న్యూస్ నిజాంపేట్**